నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 19, ఆగష్టు 2023 16 పేజీలు




## బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక తాను ముక్కలే

ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

బిజెపిని ఆశీర్వదించండి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

16లో...



## సమరభేరి సభను మరిపించేలా

# ప్రగతి నివేదన సభ

### 70 ఎకరాల్లో సభాస్థలి ఏర్పాటు



- సీఎం సభకు రెండు లక్షల మంది తరలింపునకు సన్నాహాలు
- వర్షం వచ్చినా ఆటంకం లేకుండా ఏర్పాట్లు
- బీటీగా మారిన మార్కెట్ రోడ్డు
- 3 వేల మందితో పోలీస్ బందోబస్తు
- పనుల్లో నిమగ్నమైన అధికారులు


ప్రభాతవార్త, సూర్యాపేట : సమరభేరి సభను మరిపించేలా సూర్యాపేట ప్రగతి నివేదన సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వర్షం వచ్చినప్పటికీ ఆటంకం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసీకుంటున్నారు. సభా ప్రాంగణం చేరువ వరకు వచ్చేలా పార్కింగ్ వసతులు కల్పిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల 20న సూర్యాపేట పట్టణ పర్యటనలో భాగంగా ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం బహిరంగ సభ జరగనుంది. 70 ఎకరాల్లో సభాస్థలి ఏర్పాటుకు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, ప్రత్యేక చొరవ తీసుకుని దగ్గరుండి పనులు కొనసాగేలా పర్యవేక్షిస్తున్నారు. ఒక వైపు కలెక్టర్ వెంకట్రావ్, మరో వైపు జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. కలెక్టర్, ఎస్పీ అధికారులకు కేటాయించిన పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సలహాలు, సూచనలిస్తున్నారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం పర్యటనకు సంబంధించి పలు భాధ్యతలు అప్పగించగా వారు కూడా ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు.



వివరాలు 2లో..

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



2లో...

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : డెంగ్యూ, వైరల్ జ్వరాలు,సీజనల్ వ్యాధులు వస్తున్నందున అన్ని విభాగాల వైద్య సిబ్బంది, సమన్వయంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ ఆదేశించారు.

## విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో.. అగ్నిప్రమాదం..

15లక్షల ఆస్థినష్టం



2లో...

మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త : పట్టణంలోని పాత బస్టాండ్ సమీంలోని మార్కెట్ వద్ద గురువారం రాత్రి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి చూస్తుండగానే నిల్వ చేసిన సరుకు మొత్తం అగ్గిపాలు అయింది.

## జాతీయ అవార్డు కోసం..

### పోటీలో.... పానుగోడు..



- స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ పథకం
- జిల్లాలో 15 గ్రామాలు ఎంపిక
- దేశంలో ఉత్తమ అవార్డు సాధించేందుకు కృషి
- లక్ష్య సాధనలో నిమగ్నమైన అధికార యంత్రాంగం
- రెండు రోజుల్లో ఎంపిక గ్రామాల్లో పర్యటించనున్న కేంద్రబృందం

వివరాలు 8లో..



- గోడలపై ప్రచారం...
- రాజకీయం రంగులమయం
- మీ సెప్టిక్ ట్యాంక్ నిండిందా.. అనే రాతలకు చోటు లేకుండా పోయే..!!
- నవ్వు తెప్పిస్తున్న నాయకుల తీరు..

# వాల్ సవాల్



నల్లగొండటౌన్ ప్రభాతవార్త

కొత్తొక వింత.. పాతోక రోత.. అనే సామెత పాతపడిపోయింది. ఇపుడు పాత దానినే సరికొత్తగా బయటకు తీస్తోంది నేటి తరం. కొందరు ట్రెండ్‌ను క్రియేట్ చేస్తుంటే..మరికొందరు దానిని ఫాలో అవుతుంటారు. రాజకీయ నాయకులు కూడా తమ ప్రచారానికి సరికొత్త పద్ధతులు అనుసరిస్తున్నారు. పాత వాటినే కొత్తగా వాడుతున్నారు. నల్లగొండ జిల్లాలో పాత ప్రచార విధానమే లేటెస్ట్ ట్రెండ్‌గా మారింది.

2లో...

# సమరభేరి సభను మరిపించేలా ప్రగతి నివేదన సభ



మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి జన సమీకరణకు సన్నాహాలు చేస్తున్నారు. సీఎం సభకు రెండు లక్షల మందిని తరలించాలని నిర్ణయించారు. ప్రగతి నివేదన సభ కావడంతో భారీ ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. సూర్యాపేట పట్టణ రహదారులన్నీ నూతన శోభను సంతరించుకున్నాయి. బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. సీఎం పర్యటనలో భాగంగా మార్కెట్ రోడ్డు బిటిగా మారింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయి. అధికారులు కూడా ఎవరికి కేటాయించిన పనులలో వారు నిమగ్నమయ్యారు. సభకు తరలివచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నలు దిక్కుల ఉన్న రహదారుల మరుమ్మత్తులు చేయాలని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆదేశించారు. సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ఇదిలా ఉండగా 3 వేల మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు ఎస్పీ రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. సెక్టార్ల వారీగా ఇంచార్జి అధికారులను ఎస్పీ నియమించారు. పోలీస్ లైజన్ ఆఫీసర్‌గా అదనపు ఎస్పీ ఉంటారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ బందోబస్తులో ఏడుగురు అదనపు ఎస్పీలు, 24 మంది డిఎస్పీలు, 95 మంది ఇన్‌స్పెక్టర్లు, 300 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 400 మంది ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, 1300 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 130 మంది మహిళా సిబ్బంది, 350 మంది హోంగార్డులు, రోప్ పార్టీలు ఆరు టీమ్స్, బాంబ్ స్క్వాడ్ ఎనిమిది టీమ్‌లు, డాగ్ స్క్వాడ్ టీమ్‌లు ఐదు, 19 స్పెషల్ పార్టీ టీమ్‌లను నియమించారు. జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ 22 కిలోమీటర్లు ప్రయాణం చేస్తారు. ఈ క్రమంలో ఐదు కార్యాలయాలను ఆయన ప్రారంభిస్తారు. అన్ని మార్గాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా ఆదేశించినట్లు, పబ్లిక్ మీటింగ్ వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేరొ ్కన్నారు. అవసరమైన చోట వాహనాల మళ్లింపు, ఎప్పటికప్పుడు అవసరాన్ని బట్టి వాహనాలను తాత్కాలికంగా నిలిపివేయనున న ్నట్లు పేర్కొన్నారు. ఎస్వీ కళాశాల హెలికాప్టర్ ల్యాండ్ అయిన తరువాత అక్కడి నుండి సీఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి ప్రారంభిస్తారు. ఆ తరువాత జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టర్ కార్యాలయం, సమీకృత మార్కెట్ యార్డు ప్రారంభించిన అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన తరువాత బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో కొంత సేపు విశ్రాంతి తీసుకుని హెలిప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడి నుండి హైద్రాబాద్‌కు తిరుగు పయనమవుతారు. సీఎం కాన్వాయ్‌కు అడ్డు రాకుండా తాత్కాలికంగా ట్రాఫిక్ నిలిపివేయనున్నారు. నూతన ఎస్పీ కార్యాలయ భవనం ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి, అధికారులకు, జిల్లా ప్రజలు, పోలీస్ శాఖ తరపున ఎస్పీ రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయేలా సూర్యాపేట సీఎం కెసిఆర్ సభ ఉంటుందని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని, సీఎం సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సభకు తరలివచ్చే జనానికి ఇబ్బందులు కలగకుండా తగిన ఏరా ్పట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. సీఎం సభకు మద్దతుగా గ్రామాల్లో తీర్మానాలు చేసినట్లు, సభకు తరలివచ్చేందుకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, స్వతహాగా సిద్ధం చేసుకుంటున్నట్లు మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు. ఉద్యమ సమయంలో సూర్యాపేటలో ప్రజలను ఉవ్వెత్తున చైతన్యపరచిన సమరభేరి సభను మరిపించేలా ప్రగతి నివేదన సభ ఉంటుందన్నారు. సభ విజయవంతం చేసేందుకు కెసిఆర్‌కు మద్దతుగా పలు గ్రామాల్లో తీర్మానాలు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష రూపాయల రుణమాఫీ అనంతరం సీఎం కెసిఆర్ పాల్గొం టున్న తొలి బహిరంగ సభ సూర్యాపేట అన్నారు. రుణమాఫీతో పాటు రైతుబంధు, రైతుభీమా, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నందున ముఖ్యమంత్రిని చూసేందుకు రైతులు ఆతృతగా ఎదురు చూస్తున్నారన్నారు. సూర్యాపేటను అగ్రభాగాన ఉ ంచిన కెసిఆర్‌కు ధన్యవా దాలు తెలిపేందుకు పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారని మంత్రి తెలిపారు.

# వాల్ సవాల్

మొదటి పేజీ తరువాయి




ఎన్నికలు వచ్చినపుడు వివిధ పార్టీల అభ్యర్థులు సాధారణంగా గోడమీద రాతలతో ప్రచారం చేసుకునేవారు. గోడలి ్న ముందుగానే రిజర్ ్వ చేసుకునేవారు. కానీ నల్లగొండ జిల్లాలో ఇపుడు ట్రెండ్ మారింది. ఎన్నికలకు ఇంకా 8 మాసాల టైం ఉండటంతో అభ్యర్థులు కావాలనుకుంటున్న వారు గోడలకెక్కుతున్నారు. టికెట్ ఆశించే నేతలు నీ పెతామో.. నా పెతామమో...గోడల మీద చూసుకుందాం రా..అని సవాళ్లు విసురుకుంటు న్నారు. నల్లగొండ జిల్లా కే ంద్ర నియోజకవర్గంలో ఇపుడు ఎక్కడ చూసినా వాల్ రైటింగ్స్ దర్శనమిస్తున్నాయి. ఒకే పార్టీకి చెందిన నేతలే పోటా పోటీగా గోడ రాతలు రాయిస్తున్నారట. బిఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ..అదే పార్టీ టికెట్ ఆశిస్తున్న పిల్లి రామరాజుయాదవ్ .. ఇంకొకరు చాడా కిషన్‌రెడ్డి. ఇపుడు ఈ ముగ్గురు నేతల రాతలే తీవ్ర చర్చనీయాంశం. నల్లగొండ సెగ్మెంట్‌లో అక్కడా ..ఇక్కడా కాదు పాడుబడిన బంగ్లాలపై కూడా గృహప్రవేశం చేసే వారిలా సున్నాలు వేసి రంగులతో రాయిస్తున్నారు. నాయకుల ప్రచార యావ జనానికి నవ్వు తెప్పిస్తున్నా.. రాత్రిళ్ల అటు చూడాలంటేనే భయం వేసేలా ఉండే పాడుబడిన భవనాల గోడలు సున్నాలతో మెరుస్తుండటంతో సంతోష పడుతున్నారట.

గోడలపై ప్రచారం ..

తెలంగాణలో ఎలక్షన్ ఫీవర్ మొదలైంది. రోజువారి కార్యక్రమాలతోపాటు కొత్తగా ఏం చేస్తే ఓటర్లు తమవైపు చూస్తారోనని పొలిటికల్ మైండ్స్ తెగ ఆలోచిస్తునా ్నయట నల్లగొండ జిల్లాలో.. ఆ క్రమంలోనే కనుమరుగైన ఒకనాటి ప్రచార ఆయుధాన్ని తెరపైకి తీసుకొచ్చారట. ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అయినా..ఏదైనా పార్టీ బహిరంగ సభ జరిగితే వాల్‌రైటింగ్స్‌ను విపరీతంగా రాయించేవారు. టెక్నాలజీ పెరుగుతుండటంతో గోడరాతలు చాలా కాలం క్రి తమే కనుమరుగయ్యాయి. దీంతో ఎందరో పెయింటర్స్ ఉపాది కోలో ్పయారు. చాలాకాలం తర్వాత రాజకీయ నేతల కారణంగా మరోసారి బ్రష్‌లను చేతపట్టుకున్నారట గోడల మీద రాయగలిగే పెయింటర్స్.

రాజకీయం ...రంగుల మయం..

తెల్లవారక ముందే పెయింటర్స్ కలర్ డబా ్బలతో రాతలు రాసేందుకు ఖాళీగా ఉన్న గోడలముందు వాలిపోతున్నారట. నేతల పోటా పోటీతో..ఇంతకు ముందు.. మీ సెప్టిక్ ట్యాంక్ నిండిందా.. ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి అని కనిపించే ప్రకటనలకు చోటు లేకుండా పోయిందట. ఇదే సమయంలో పోస్టరు ్ల, ఫ్లెక్సీలతోను నేతలు చిన్న సైజు యుద్ధమే చేస్తున్నారట. ఇందులో ప్రస్తుత ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పిల్లి రామరాజు, బిజెపి నేత నాగం వర్షిత్‌రెడ్డి, మాదగాని శ్రీనివాస్‌గౌడ్ ముందు వరుసలో ఉన్నారట. కంచర్ల భూపాల్‌రెడ్డి ఇప్పటి వరకు తాను చేసిన అభివృద్ధికి సంబంధించిన పోస్టర్లను అతికిస్తుండగా ఆయనకు పోటీ నేతగా ప్రచారంలో ఉన్న పిల్లి రామరాజు కూడా వేలాదిగా పోస్టర్లను అతికిస్తున్నారు. నల్లగొండ అసెంబ్లీ సీటుకు బిజెపి నుంచి గట్టి పోటీ చేయాలనుకుంటున్న నాగం వర్షిత్‌రెడ్డి కూడా ప్రధాన సర్కిల్స్‌లో భారీగా ఫెకీ ్సలను ఏరా ్పటుచేస్తూ జనాలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీకి దీటుగా వర్షిత్‌రెడ్డి కూడా ప్రజల్ని ఆకర్షించేందుకు ఫ్లెక్సీ వార్‌కు దిగడంతో రాజకీయం రంజుగా మారింది. రెండు ప్రధాన పార్టీలకు చెందిన నేతలు జనాలను ఆకర్షించేందుకు పాత, కొత్త పద్ధతులను ఎంచుకోవడంతో పెయింటర్స్‌తోపాటు ప్రింటింగ్ ప్రెస్‌వారికి ఉపాధి దొరుకుతోంది. రాజకీయ నాయకుల ప్రచారం కోసం సాగుతున్న గోడ రాతలయుద్ధం శృతిమించకుండా ఉంటే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు.







# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మెదటి పేజీ తరువాయి

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, దాని అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో డెంగ్యూ కేసులు రాపిడ్ డెంగ్యూ కిట్ ద్వారా పరీక్షించి పాజిటివ్ వస్తె ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేసి పాజిటివ్‌గా వస్తేనే డెంగ్యూ పాజిటివ్‌గా ప్రకటించాలని ఆదేశించారు. ఈసీజన్లో చాలామంది వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నందున జ్వరాల కారణంగా రక్తంలో ప్లేట్లెట్స్ పడిపోవడం జరుగుతుందన్నారు. ప్లేట్లెట్స్ కోసం బ్లడ్ బ్యాంకులకు వస్తున్నా వారిసంఖ్య పెరుగుతుందని, ప్రైవేట్‌బ్లడ్ బ్యాంకుల నుండి ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ప్లేట్ లెట్స్ యూనిట్‌లు వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. ఈ విషయంలో అజాగ్రత్తగా ఉండరాదు అని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లాలో ఎన్ని డెంగీ కేసులు ఉన్నాయని డిఎంహెచ్ఓను అడగగా 38 కేసులు ఉన్నాయని తెలిపారు. ఆ కేసులకు సంబంధించిన మండలాల వారిగా సమీక్షించారు. ఆయా ప్రాంతాలలోని గృహ సముదాయాల ప్రాంతాలలో ఎంత మందికి టెస్టులు చేశారు అని అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ శాఖల వారు కలిసి వెళ్లారు. ఏమని అవగాహన కలిగించారు. తీసుకోవాల్సిన జాగ్రత్త వివరాలు తెలుసుకున్నారు. జ్వరంతో ప్రభుత్వ గాని, ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే వారికి విధిగా టెస్టులు చేయాలన్నారు. డెంగ్యూ కేసులు నమోదు వివరాలు ఎప్పటికప్పుడు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు పంపించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో నమోదైన డెంగ్యూ కేసుల విషయంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీల శాఖ వారు సమన్వయంతో పని చేయాలని కోరారు. జిల్లా టీబి ఫోరం కమిటీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అవసరమైన చోట టీబి క్లబ్బులను ఏర్పాటు చేయాలన్నారు. టీబి కేసుల విషయంలో డిపిఓ, టిబి ఆఫీసర్ ఫోకస్ పెట్టాలన్నారు. జిల్లాలో మొత్తం టీబి కేసులు ఉన్నాయని అడుగగా, 1176 కేసులు, ప్రైవేటు 450 కేసులు ఉన్నట్లు టిబి ఆఫీసర్ వివరించారు. ఎన్ఎస్ఎస్ వాళ్లను టీబి క్లబ్బులకు అనుసంధానం చేయాలని సూచించారు. ఎండిఆర్ కేసులు మిర్యాలగూడ దేవరకొండలో ఎక్కువగా ఉన్నాయని టీబి ఆఫీసర్ తెలిపారు. నిక్షయ మిత్ర కోసం ఎన్ని రిజిస్టర్ సంస్థలు ఉన్నాయని ప్రశ్నించారు. సత్వ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హెచ్ఐవి రోగులకు ఆరోగ్య సేవలు, ఎయిడ్స్ సొసైటీ గురించి చర్చించారు. ఐసిపి ఎన్ని సెంటర్లు ఏం విధులు నిర్వహిస్తున్నారుఅని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా వైద్య సేవలు విస్తృతం చేయాలన్నారు. దేవరకొండలో భవిత, పిహెచ్సి సెంటర్ల వారు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని రకాల అంగవైకల్యం గల వారి పూర్తి వివరాల కోసం అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల చేత సర్వే చేయించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, డిఎంహెచ్ఓ కొండలరావు, డాక్టర్లు లచ్చినాయక్, మాతృ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.రాజకుమారి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో.. అగ్నిప్రమాదం..15లక్షల అస్థినష్టం

మెదటి పేజీ తరువాయి

బాధితుడు మోసిన్ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సమయంలో విద్యుత్ స్తంభంపై మంటలు చెలరేగి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, గోడౌన్ వెనుక భాగంలో మంటలు కనిపించడంతో తాము పరుగున వెళ్లి ఆర్పేందుకు ప్రయత్నించే లోపే ఒక్కసారిగా మంటలు ఉధృతంగా చెలరేగడంతో బయటకు పరిగెత్తుకు వచ్చానని.. చూస్తుండగానే అగ్నికీలలు గోడమంతా అక్రమించి శ్రావణమాసం ప్రవేశించడంతో వినాయక చవితి తదితర పర్వదినాలను దృష్టిలో ఉంచుకొని డెకర్లేషన్ల బట్టలు, ప్లాస్టిక్ డిజైన్లు భారీ ఎత్తున నిల్వ చేశామని, అగ్నిప్రమాదంలో సుమారు 15లక్షల అస్థినష్టం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మూడుగంటలు ప్రయత్నిస్తున్నప్పటికీ మంటలు ఇంకా అదుపులోకి రాలేదన్నారు. ఇంకా మంటలు అర్పే కార్యక్రమం కొనసాగుతూ ఉంది.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**: కుందూరు జయవీర్‌రెడ్డి**

*హాలియా, అగస్టు 18, ప్రభాతవార్త:*

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా జడ్పీ హెచ్‌ఎస్ హైస్కూల్‌ను అయన సందర్శించి విద్యార్థుల మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు గత కొంత కాలంగా పురుగులు ఉన్న బియ్యాన్ని వండిపెడుతున్నారని, విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్, ఎంఈవో అధికారులతో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చూడాలని అయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, స్థానిక కౌన్సిలర్ గౌని సుధారాణి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్,



టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, పిల్లి అంజనేయులు, మజహార్, కుకుడాల అంజనేయులు, సుధాకర్, రమణారెడ్డి, మహ్మద్ సాజీద్, సైదులు, సింగారపు నగేష్, నరసింహా, రంజిత్, వసంతకుమార్ తదితరులు ఉన్నారు.

## తేరా భిక్షంరెడ్డిని పరామర్శించిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

*హాలియా, ఆగస్టు 18, ప్రభాతవార్త:*



మండలంలోని పంగవానికుంట గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేరా భిక్షంరెడ్డిని నల్లగొండలోని లివర్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అయనను మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శించారు. అనంతరం డాక్టర్లతో అయన అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నల్లగొండ టౌన్ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# దేశం అబ్బురపేడలా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే పైళ్ల



*బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త*

దేశం అబ్బురపేడలా రైతు సంక్షేమ పథకీఆలు అమలు అవుతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో 17 ఎకరాల్లో రూ.1.45 కోట్లతో చేపట్టిన మోడల్ మార్కెట్ యార్డు ప్రహరిగోడ నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, బీమా, ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో అయిల్



ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కుశంగుల సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ బీకు నాయక్,రైతు సమన్వయ రైతు జిల్లా అధ్యక్షులు అమరేందర్, జెడ్పీటిసి గోళి ప్రనిత పింగల్‌రెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, టి.స్వప్న రాజశేఖర్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, సబిత, బూక్యా దేవ్ సింగ్, అంజిరావు, సుధాకర్, చీర ఐలయ్య, మహిపాల్‌రెడ్డి, మహేష్, చంద్రయ్య, రఘునాథ్, వెంకటరమణ, శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, ఆల్వ మోహన్‌రెడ్డి తదితరులూన్నరు.

## పులిచర్లను మండలంగా ప్రకటించాలి

*పెద్దవూర, ఆగస్టు 18 ప్రభాతవార్త:*




మండలంలోని పులిచర్ల గ్రామపంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పులిచర్ల మండల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా గ్రామాల ప్రజలు దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రానికి కావాలి ్సన అన్ని సకల సౌకర్యాలు పులిచర్ల గ్రామంలో ఉన్నందున మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పుడున్న పెద్దవూర మండల కేంద్రానికి ఏ అవసరం వచ్చిన వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల కేంద్రంగా ప్రకటించినట్లయితే విద్యార్థులకు, రైతులకు ప్రజలకు మేలు చేసిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, దేవసాని పుల్లారెడ్డి, గుండబోయిన లక్ష్మయ్య, జంపుల శ్రీనివాస్, చాపల వెంకట్‌రెడ్డి, రమావత్ బిచ్యానాయక్, మునిలాల్ గురవయ్య, వెంకటయ్య, వెంకన్న, నారయ్య, ముత ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

*కట్టంగూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త*

మండల కేంద్రములో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహ గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షులు యర్కల లక్ష్మణ్‌గౌడ్‌లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ గౌడ సంఘం అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనుగౌడ్ వార్డు సభ్యులు పోడిచేటి సైదులుగౌడ్, అంతటి నాగేష ్గౌడ్, గౌడ సంఘం డైరెక్టర్ యర్కల అంజయ్యగౌడ్,యర్కల



శ్రీనుగౌడ్, కానుగు లింగయ్యగౌడ్, పోగుల అంజయ్యగౌడ్,గుండు పరమేష్ గౌడ్, గుండు శేఖర్‌గౌడ్ ఐయితగోని మల్లికార్జున్‌గౌడ్, చిత్తలూరి లక్ష్మికాంత్‌గౌడ్, ఆకుల వెంకన్నగౌడ్, పోడిచేటి హరీష్ గౌడ్, చిత్తలూరి రాజుగౌడ్, గుండు ఉపేందర్‌గౌడ్,అంతటి రామక్రిష్ణగౌడ్,పల్స సందీప్ గౌడ్,బొమ్మగాని మహేష్ గౌడ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న పోరాటం స్పూర్తిదాయకం

*కొండమల్లేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల విముక్తి కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్పూర్తిదాయకమని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించడం మనందరికీ గర్వకారణమన్నారు. బిసిల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి చేనగోని శివగౌడ్, బొడిగె శంకర్ గౌడ్, సురకారపు మారయ్య, సురకారపు పేద మారయ్య, బాలరాజు గౌడ్, గణేష్, పందుల కోటయ్య, పందుల శివ, వెంకటేశ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 10 వేల అర్థిక సహాయం

**హాలియా, అగస్టు 18, ప్రభాతవార్త:** మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన కుంచం లింగస్వామి అనారోగ్యంతో మృతి చెందగా అయన కుటుంబానికి బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ రూ. 10 వేల అర్థిక సహాయం చేశారు. అనంతరం అయన బౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట మారేపల్లి మాజీ సర్పంచ్ భిక్షపతి, యాదయ్య, వడ్డెని లక్ష్మయ్య, వెంకన్న, శివయ్య, శివాజీ, శ్రీను, బీమ్లా, వెంకటేశం, ఈదయ్య, మల్లేష్, హనుమంతు, రవి, దుర్గా, శంకర్, అంజయ్య, కుంటిగొర్ల రాజశేఖర్ రామాంజి, వెంకులు, సుబ్బయ్య, శేఖర్, యాదయ్య, పెద్దులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త*



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పంజాల జైహింద్‌గౌడ్, బండారు ఆగమయ్యగౌడ్, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, కొంతం లింగయ్య, టంటం జహంగీర్, పంజాల వెంకటేశం, కాసుల ఆంజనేయులు, రఘు, నారగోని మహేష్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*నాంపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని జాన్‌తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సభావత్ రాంకోటి అనారోగ్యంతో మృతి చెందడంతో సర్ధార్ ద్వారా ఫోన్‌లో విషయం తెలుసుకున్న రైతుబంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి తన అనుచరుడు, బిఆర్ఎస్ ఎస్టీ సెల్ సపావత్ సర్ధార్ ద్వారా రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని భాదిత కుటంబానికి పంపించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భాషా, జబ్రూ, కోట్యా, శ్రీను, లచ్చిరాం, శంకర్, శ్రీను, రవి, నరేష్, మెగావత్ యాదగిరి, హరిసింగ్, వార్డు సభ్యులు, బిఆర్ఎఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్గీకరణ జోలికి వస్తే చంద్రబాబుకు పట్టిన గతే పటిస్తాం

అనంతగిరి, ఆగస్టు 18 (ప్రభాతవార్త)

రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీల వర్గీకరణకు వత్తాసు పలికే రాజకీయ పార్టీలకు గతంలో చంద్రబాబుకు పట్టిన గతే పడుతుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సూదుల రాములు అన్నారు. శుక్రవారం మండల కే ంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బిజెపి, కాంగ్రెస్‌లు కాలం చెల్లిన వర్గీకరణ బూటకాన్ని తెరమీదకు తేవడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణను నెత్తిన పెట్టుకుని మాలలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. 1999లో అప్పటి టీడీపి కేంద్రంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రభుత్వపరంగా ఆర్డినెన్స్ జారీ చేసి రాష్ట్రంలో ఉన్న మాలలకు విద్య, ఉద్యోగ పరంగా తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ అంశాన్ని సవాల్ చేస్తూ అప్పట్లో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివిరావు నాయకత్వంలో హైకోర్టు, సుప్రీం కోర్టులను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. ఆ తరువాత ఎస్సీల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీలకు వర్గీకరించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ



మాత్రం లేదని సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పునిచ్చిందన్నారు. ప్రస్తుతం వర్గీకరణ అంశాన్ని లేవనెత్తకపోతే తమ రాజకీయ మనుగడ లేదని భావించిన పార్టీలు న్యాయస్థానాల తీర్పులను ధిక్కరిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఎస్సీల వర్గీకరణ విషయాన్ని లేవనెత్తకుండా ఉండాలన్నారు. లేకుంటే రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

కోదాడ రూరల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త)



దక్షిణ భారతదేశపు మొదటి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజన్‌గౌడ్ మాట్లాడుతూ గోల్కొండ నవాబును ఎదురించి పోరాడి మహోన్నతమైన మహా నీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. తెలంగాణలో స్థానిక స్వపరిపాలనను ఏర్పాటు చేసి దక్కన్ రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించ గోల్కొండ కోటపై స్వతంత్ర బావుట ఎగురవేసి ఎనిమిది నెలల కాలం పరిపాలించిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండా సైదయ్యగౌడ్, కాసాని శ్రీనివాస్‌గౌడ్, అలవాల అపర్ణ వెంకటగౌడ్, సంపెట ఉపేందర్, మరికంటి లక్ష్మణ్‌గౌడ్, ఉయ్యాల నర్సయ్య, పుట్టా వెంకటేష్, గాలి శ్రీనివాస్‌గౌడ్, పోలంపల్లి ఎల్లగౌడ్, బాలెబోయిన శ్రీనివాస్, బండి శ్రీను, మేకపోతుల సత్యనారాయణ, అనంతుల మహేష్, సంపెట నరేష్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగం పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతున్న కెసిఆర్

మునగాల, ఆగస్టు 18 (ప్రభాతవార్త)

రైతాంగం పట్ల కెసిఆర్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణగూడెంలో వ్యవసాయ క్షేత్రంలో విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన తాళ్లపాక రాంబాబు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్య, ఇద్దరు పిల్లలు కలిగిన రాంబాబు అతి చిన్నవయస్సులోనే కరెంట్ షాక్‌కు గురై అర్ధాంతరంగా చనిపోతే కనీస ఆర్థిక సహాయం చేయని కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమెలా అవుతుందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ గారడీ మాటల వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలుగు రైతు సంఘం ఎల్లవేళలా రైతులకు అండగా నిలబడు



తుందని, రాంబాబు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఒరుగంటి ప్రభాకర్, కొల్లు నర్సయ్య, గుండు నాగేశ్వరరావు, నాదెళ్ల గోపాల్‌రావు, సాతులూరి గురవయ్య, అడిదెల సుబ్బారెడ్డి, వేట అశోక్ పాల్గొన్నారు.

# గుంటి రఘునాధస్వామి దేవాలయంలో శ్రావణ మాస పూజలు

కోదాడ టౌన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త)



స్థానిక గుంటి రఘునాధస్వామి దేవాలయంలో శ్రావణ మాసంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసంలో వచ్చిన తొలి శుక్రవారం కావడంతో వరలక్ష్మి పూజ నిర్వహించారు. వేనేపల్లి లీలాదేవి శ్రీనివాసరావు దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాల్లో వేనేపల్లి ప్రసాద్ - శోభారాణి, చిగురుపాటి ప్రసాద్‌రావు, భిక్షం దంపతులు పాల్గొన్నారు. నల్లాన్ రాఘవాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య పాల్గొన్నారు.

# శ్రీ వరవర రంగనాయకభాషా నిలయంలో నేతాజి వర్ధంతి

కోదాడ రూరల్, ఆగస్టు 18 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని శ్రీ వరవర రంగనాయకస్వామి భాషా నిలయం గ్రంథాలయంలో శుక్రవారం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన నేతాజి సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజి చేసిన పోరాటం, త్యాగం అసమానమన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠకులు పాల్గొన్నారు.



# కోదాడ





# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

నడిగూడెం, ఆగస్టు 18 (ప్రభాతవార్త)



అర్హులైన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని కరివిరాల గ్రామంలో శుక్రవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 15 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వక ఎంతో మంది ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్ కార్డులు తప్పనిసరి అయినందున అర్హులైన అందరికీ ఇవ్వాలన్నారు. రేషన్ కార్డుల్లో పిల్లల పేర్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో అర్హులందరికీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అంజయ్య, ఎస్‌కె మస్తాన్, భద్రయ్య, సర్దార్, సతీష్‌రెడ్డి, రంజాన్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు ఖాయం

నడిగూడెం, ఆగస్టు 18 (ప్రభాతవార్త)



జరగబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిల నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ కేతనం ఎగురవేస్తుందన్నారు. కరివిరాల, కేశవాపురం, వేణుగోపాలపురం, రత్నవరం, నడిగూడెం తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజా సమస్య లను తెలుసుకున్నారు. మన ఊరు - మన కాంగ్రెస్‌లో భాగంగా చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన లభించిందన్నారు. గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలంధర్, పాషా, రామకోటయ్య, హరి, రాము, కిరణ్, కుమార్, పవన్, సాయి, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళకు టిక్కెట్ ఇవ్వాలి

నడిగూడెం, ఆగస్టు 18 (ప్రభాతవార్త)



కోదాడ అసెంబ్లీ టిక్కెట్ దళిత మహిళకు కేటాయించాలని తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది దళితులు, చురుకుగా పాల్గొని రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారని, 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన నేప థ్యంలో దళిత మహిళకు కోదాడ టిక్కెట్ కేటాయించాలని జడ్పీటీసి, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు అన్నారు. తాను కూడా ప్రజా ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్య మంలో పాల్గొని పోరాటాలు చేసినందున తనకు పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఐశ్వర్య స్వచ్ఛంధ సేవా సంస్థ పేరుతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. జడ్పీటీసిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు చేసి మండలాభి వృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు, క్రీడాకారులకు ఐశ్వర్య స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. తనకు కానీ దళిత మహిళలకు గానీ కోదాడ అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వాలని బాణాల కవిత కోరారు.

# పాపన్నగౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకం : సోమగాని

కట్టంగూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల విముక్తి కోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమని గౌడ యువజన సంఘం జిల్లా నాయకులు సోమగాని రామకృష్ణగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాంనగర్ యూత్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ నిరంకుశ పాలనను ఎదిరించి, ఖిలాషాపూర్ కేంద్రంగా రాజ్యాన్ని స్థాపించిన తెలంగాణ విప్లవ జ్వాలా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం మనందరికీ గర్వకారణమన్నారు. బీసీల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కార్య కమాలు నిర్వహిస్తోందన్నారు. పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు నిమ్మల యాదయ్యగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ నిమ్మల సత్యనారాయణగౌడ్, యువజన సంఘం నాయకులు యర్కల శేఖర్‌గౌడ్, నిమ్మల ఉపేందర్‌గౌడ్, యర్కల సత్తయ్య, యర్కల శ్రీను,యర్కల శంకరయ్య,యర్కల నరసింహా, మల్లెబోయిన రాజ శేఖర్, రాజు, రమేష్ చెర్రీ సతీష్, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## 100 క్వింటాళ్ల ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత

కట్టంగూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త



ప్రజాపంపిణీ చేసే బియ్యాన్ని అక్రమంగా నిల్వవుంచిన పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలోని అయిటిపాములలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అందించిన వివరాల ప్రకారం మండలంలోని అయిటిపాములలో ప్రజాపంపిణీకి సంబం ధించిన బియ్యాన్ని అక్రమంగా నిల్వవుంచగా సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడిచేసి భూపతి శంకర్‌తోపాటు కందగట్ల శివ, గుండగోని చంద్రశేఖర్, భీమనబోయిన లింగరాజు, సతీష్‌లను అదుపులోకి తీసుకుని, అశోక్‌లేలాండ్ వాహనంలో అక్రమంగా నిల్వవుంచిన 100 క్వింటాళ్ల బియ్యంతోపాటు వాహనాన్ని సీజ్ చేసి 6ఎ కింద కేసు నమోదు చేసినట్లు కట్టంగూర్ ఎస్ఐ డి.రాజు తెలిపారు. ఈ దాడుల్లో నకిరేకల్ సివిల్ సప్లై అధికారి రాచకొండ జ్యోతితోపాటు,రెవెన్యూ, పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా గరిడేపల్లిలో వనమహోత్సవం

గరిడేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గరిడేపల్లిలో శుక్రవారం వనమహోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం ఆరంభంలోని మొదటి శుక్రవారం వనమాస మహోత్స వాన్ని నిర్వహించారు. ఉదయం ఆనవాయితీగా ప్రభ బండ్లతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. హుజూర్ నగర్ శాసనసభ్యులు శానం పూడి సైదిరెడ్డి కనకదుర్గ గుడికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనమహోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా తమ పొలాల వద్దకు వె ళ్లి అమ్మవారికి నైవేద్యం పెట్టి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ప్రతి ఇల్లు ఆడపడుచులు, అల్లుల్ల రాకతో సందడిగా కనిపించింది. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వాగులో పడి వ్యక్తి మృతి

అనంతగిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నెల్లూరి జనార్ధన్(41)కు గత 20 ఏళ్ల క్రితం వివాహమైంది. కొంత కాలం తరువాత భార్యభర్తలిద్దరు విడిపోయారు. అప్పటి నుండె ఒక్కడే కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకకు గ్రామ శివారులో గల పాలేరు వాగులో స్నానం చేస్తుంటాడు. రోజు మాదిరిగానే పాలేరు వాగులో స్నానానికి వెళ్లిన జనార్ధన్ ప్రమాదవశాత్తు వాగులో జారిపడి నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుని సోదరి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరిస్తా

కొండమల్లేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త

కొండమల్లేపల్లిలోని హైదరాబాద్ రోడ్డులో గల మల్లెలగట్టు సమీపంలో నివాసం ఉంటున్న నూతనగంటి ఆణి ఇంట్లో గురువారం షార్ట్‌సర్క్యూట్ కావడం గురించి తెలుసుకున్న ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని ఇచ్చారు. అలాగే కరెంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## మొక్కలు నాటిన మున్సిపల్ కమీషనర్

నల్లగొండ అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త



హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ శుక్రవారం డంపింగ్ యార్డులో మొక్కలను నాటి నీటిని పట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ప్రతి శుక్రవారం తమ ఇంటి పరిసరాల్లోని మొక్కలకు పాదులు చేసి నీటిని పోసి సంరక్షించు కోవాలని తెలిపారు. అదే విధంగా కుండీలు, కూలర్లలో నీరు నిల్వ ఉండ కుండా చూసుకుని ఫ్రైడే డ్రైడేగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ ఎసిపి నాగిరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి - ఎస్ఎఫ్ఐ

నార్కట్‌పల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త



విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్ళపై చర్చించి భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాల కార్యాచరణను రూపొందించడానికి విద్యార్థి పోరాటాలకు పుట్టినిల్లయిన హాలియాలో నిర్వహించనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ 44వ నల్లగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా విధానాల పట్ల అవలంబిస్తున్న తీరుపై పోరాటాలకు సన్నద్ధం చేయ డానికి ఈ 44వ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ముస్కు రవీందర్, గోపీనాథ్, నవీన్, బ్రహ్మం, మధు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

బీబీనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త

రైలు ప్రమాదంలో వ్యక్తికి తవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రైల్వే స్టేషన్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్ టికెట్‌తో ఉన్న సుమారు 35 ఏళ్ల వయస్సుల జాఫత్ అన యువకుడు బీబీనగర్ స్టేషన్‌కు రైలు చేరుకున్న సమయంలో రైలు నెమ్మదిగా కదలడంతో రైలు నుంచి దిగేందుకు ప్రయత్నించిన క్రమంలో కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో రెండు కాళ్లు నుస్తు నుస్తు అయ్యియి. ఈ మేరకు చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో అన్నదానం

హాలియా, ఆగస్టు 18, ప్రభాతవార్త:

మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన కుంచం లింగస్వామి మృతి చెందడంతో బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో చనిపోయిన నిరుపేద కుటుంబాలకు తనవంతు ఆర్థిక సహాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సాగర్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ మండలి లింగయ్య తదితరులు ఉన్నారు.

## నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం

నాగార్జునసాగర్, ఆగస్టు 18, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 520.10 అడుగులు 149. 4580 టిఎంసిలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు, ఎడమ కాలువకు నీటి విడుదల లేదు. ఎస్ఎల్‌బిసికి 450 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 450 క్యూసెక్కులుగా ఉన్నది.

## ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

మునగాల, ఆగస్టు 18 ప్రభాతవార్త

దక్షిణ భారతదేశపు మొదటి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని కంఠ మహేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గోల్కొండ నవాబును ఎదురించి పోరాడి మహోన్నతమైన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నారగాని వెంకయ్యగౌడ్, నారగాని వె ంకన్నగౌడ్, మామిడి శ్రీను, గండు అంజయ్యగౌడ్, కీర్తి రామస్వామి, మండవ శ్రీనుగౌడ్, నారగాని వెంకటేశ్వర్లు, మండవ శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్, నారగాని గోపిగౌడ్, అమరగాని శ్రీను గౌడ్, కట్టకోల బజారుగౌడ్, ప్రదీప్‌గౌడ్, అమరగాని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నడిగూడెం, ఆగస్టు 18 ప్రభాతవార్త

సమగ్ర శిక్షలో 15 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని ఆ సంఘం జిల్లా నాయకులు నందిగామ రామారావు, కాసాని నాగరాజు కోరారు. మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేపట్టగా పోలీసులతో అరెస్టు చేయించి నిర్బంధించడం సరైంది కాదన్నారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టులో మండల, స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్, ఐఈఆర్‌పిలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యాభివృద్దికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని, భవిష్యనిధి సౌకర్యం కల్పించాలన్నారు.

# నల్లగొండ నియోజకవర్గానికి నిధులు విడుదల

## - హర్షం వ్యక్తం చేసిన నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త*

నల్లగొండ నియోజవర్గంలోని 20 నూతన గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం కొరకు రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తమ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి శుక్రవారం ధన్యవాదాలు తెలిపారు. దీంతో నూతన గ్రామపంచాయితీగా ఏర్పడ్డ అన్ని గ్రామాలకు, పాత భవనాలు కలిగి శిధిలావస్థలో ఉన్న గ్రామాలకు కూడా రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరయా ్యయని, దీంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు స్వంత భవనాలు ఏర్పడ్డట్లయిందన్నారు. తిప్పర్తి మండలం లోని గోదావరి గూడెం, మామిడాల, గడ్డికొండారం, కంకణాలపల్లి, జంగారెడ్డి గూడెం, యాపలగూడెం, వెంకటాద్రిపాలెం, సోమోరిగూడెం, నల్లగొండ మండలంలోని నర్సింగ్‌బట్ల, తొరగల్, జికె.అన్నారం, ఖాజీ రామారం, కనగల్ మండలంలోని తేలకంటిగూడెం, తుర్కపల్లి, బచ్చన్న గూడెం, శాబ్దుల్లాపురం, చర్లగౌరారం, తిమ్మన్నగూడెం, బాబా సాహెబ్‌గూడెం, ఏమిరెడ్డిగూడెం మొత్తం 20 గ్రామాలకు ఒక్కొక్క గ్రామ పంచాయితీకి రూ.20లక్షల చొప్పున మంజూరు అయినట్లు తెలిపారు.



వెంటనే ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు వెంటనేపనులు ప్రారంభించి పూర్తి చేయలవలసిందిగా ఆదేశించారు.

## విఓఏ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఐకెపి సిబ్బంది

*గుర్రంపోడ్, ఆగస్టు 18, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల పరిధిలోని అమలూరు గ్రామ పంచాయతీకి చెందిన గనిపల్లి పెద్ద వెంకన్న మహిళా సంఘాల పుస్తక నిర్వహణ కర్త విఓఏగా గత 30ఏళ్ళ నుంచి మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పిస్తూ వారందరిలో ఒకరిగా ఉంటున్న సమయంలో విధి వక్రీభవించి గత పది రోజుల క్రితం దేవరకొండ డిఎస్పి ఆఫీస్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. మరణించిన విఓఏ గనిపెల్లి వెంకన్న కుటుంబానికి అండగా మేమున్నామంటూ ఐకెపి సిబ్బంది మరియు విఓఏల సంఘం తరపున తన కుటుంబ సభ్యులకు రూ. 74వేలు ఆర్థిక సహాయాన్ని



అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం మహేశ్వర్‌రావు కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ రాజేశ్వరి, శ్రీశైలం, శేఖర్, సంధ్య, పద్మ, విఓఏల సంఘం అధ్యక్షురాలు సల్వాది సైదమ్మ, శంకర్ యాదయ్య, పుష్ప, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్

## ...రమావత్ రమేష్‌నాయక్

*దేవరకొండ,18ఆగష్టు,ప్రభాతవార్త:*

మొఘల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపన చేసి రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారులు, జగీర్దారుల ఆరాచకాలపై కత్తి పట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు రమావత్ రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ సర్వాయి పాపన్న సామాన్యుడు కావడంవల్లే దక్కగలిగిన కీర్తి దక్కిందన్నాని,ఆయన ప్రతిభ



కాలగర్భం లోకలిసి పోయిందన్నారు. దళిత బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని మొట్టమొదటగా నిరూపించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలిపారు. తెలంగాణ గడ్డపై దళిత, బహుజన మైనార్టీలతో కలిసి ప్రజా రాజ్యాన్ని నిర్మించిన వీరుడు పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్, మహ్మద్ ఇమ్రాన్, గ్యార యాదగిరి, మాతంగి జాన్,హేమంతు, రవినాయక్, దత్తునాయక్, అనిల్, జెస్సిక, తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి సభ్యత్వ నమోదు

*దేవరకొండ,18ఆగష్టు,ప్రభాతవార్త:*



పట్టణంలోని వివిద పాఠశాలల్లో శుక్రవారం ఏబివిపి నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమంచి గోపిచంద్ మాట్లాడుతూ ఏబివిపి విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ ,దేశభక్తిని నింపుతూ ,దేశభవిష్యత్తును కాపాడేవింగా పనిచేస్తుందన్నారు.విద్యార్థులు ముందుకు వచ్చి స్వచ్ఛంధంగా సభ్యత్వాలు తీసుకోవడంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హేమ సుందర్,ఈశ్వర్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్వంత డబ్బులతో మట్టిరోడ్డు నిర్మాణం

*కొండమల్లేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త*

కొర్రోని తండా గ్రామపంచాయితీ పరిధిలో గ్రామ ప్రజలు తమ వ్యవసాయ పనులకు వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడంతో గౌరవ కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనేవారు సానుకూలంగా స్పందించి తమ స్వంత డబ్బులతో సుమారు రెండు కిలోమీటర్ల వరకు మట్టిరోడ్డును వేయిస్తున్నారు. శుక్రవారం రోజున కొబ్బరికాయ కొట్టి మట్టిరోజు పనులను ప్రారంభించారు.






## తోపుచర్ల సర్పంచ్ మంగ యాదగిరికి పితృవియోగం

### మంగ రాములు ఆకస్మిక మృతిపట్ల పలువురు సంతాపం

*మాడ్గులపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త*



మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామపంచాయితీ సర్పంచ్ మంగ యాదగిరి తండ్రి మంగ రాములు (66) ఆకస్మికంగా మృతిచెందారు. శుక్ర వారం సాయంత్రం అధిక రక్తపోటు కారణంగా కండ్లు తిరిగి కిందపడిపోయి అప్పటికప్పుడే మృతి చెందాడు. రాములు మరణవార్తతో తోపుచర్ల గ్రామంలో విషాధ చాయలు అలుము కున్నాయి. మంచితనానికి మరోపేరుగా అందరితో కలిసి మెలిసి ఉంటూ ఆప్యాయంగా పలకరించే రాములు మరణాన్ని గ్రామ స్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. రాములు మృతదేహానికి గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం మృతుని భార్య మంగ సుగుణమ్మ కుమా రులు గ్రామపంచాయితీ సర్పంచ్ మంగ యాదగిరి-రమణ మంగ నాగరాజు ధనలక్ష్మీ కుమార్తెలు పద్మ జానకమ్మలను పరామర్శించారు. మృతుని అంత్యక్రియలు శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎంపిపికి వినతి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లిలోని హైదరాబాద్ రోడ్డులోని వినాయకనగర్ కాలనీలో ఉన్న 33కెవి, 11కెవి వైర్లను తొలగించి తమ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు శుక్రవారం ఎంపిపి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కొండమల్లేపల్లి మండలం దూదిపాల శ్రీధర్‌రెడ్డి మాట్లా డుతూ కరెంటు వైర్లను తొలగించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## సత్యనారాయణ స్వామి దేవాలయంలో పూజలు

*నాగార్జునసాగర్, ఆగస్టు 18, ప్రభాతవార్త:*

సత్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు వ్రతాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు రాధాకృష్ణమాచార్యులు మాట్లాడుతూ శ్రావణమాసం ఆలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏడవ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిరాకొండయ్య గౌడ్ శ్రావణ మాస ప్రత్యేక పూజలో పాల్గొని భక్తులకు వాయినాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు.






# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు సాధించాలి

చిట్యాల, ఆగస్టు 18 ప్రభాతవార్త

మున్సిపల్ కేంద్రంలో బిజెపి నకిరేకల్ లీగల్ సెల్ కన్వీనర్, గౌడ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయసాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్నగౌడ్, బత్తుల ప్రభాకర్‌గౌడ్, బొడిగె అశోక్‌గౌడ్, మాన శ్రీనివాస్, గంజి గోవర్ధన్, రామకృష్ణ, కొరబోయిన లింగస్వామి, మర్రి హరీష్‌రెడ్డి, దినేష్, కాటన్, సందీప్, సత్తయ్య, మోరా ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో:**

ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భువనగిరి రోడ్డులో గల పార్టీ కార్యాలయం నందు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో వరికల గోపాల్, ఉయ్యాల లింగస్వామి, అనంతుల శంకర్, మార్గం వెంకన్న, పబ్బతి మల్లయ్య, బూరుగు నరేష్, పంగరెక్క లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



**బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో:**

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. యువజన విభాగం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోగు శ్రీకాంత్, చేగూరి సైదులు, అన్వర్, జానీ, వంశీ, భరత్, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నకిరేకల్‌లో 5కే రన్

నకిరేకల్,ఆగస్టు 18 ప్రభాతవార్త :



ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో నేడు నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఇందిరాగాంధీ విగ్రహం నుండి నకిరేకల్ బైపాస్ వరకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ ప్రసాద్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఉత్తర్వుల ప్రకారం 5కే రన్‌ను నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ ఉదయం 6గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# ఘనంగా సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ జయంతి వేడుకలు





నకిరేకల్,ఆగస్టు 18 ప్రభాతవార్త :

తెలంగాణ బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయ్ పాపన్న చిత్ర పటానికి కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన విప్లవ కారుడు పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, దేవులపల్లి వెంకన్న, మహ్మదవ్ సర్వర్ మియా, శ్రీనివాస్, యాదగిరి, నాగయ్య, యూసుఫ్, రాజశేఖర్, మహేష్, నాగరాజు, సైదులు, పశుపతి, ముత్యాలు, మధు, శ్రవణ్, జావిద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

**కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో:**

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను నకిరేకల్‌లో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయ్ పాపన్న చిత్ర పటానికి కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపతి వెంకట్ నారాయణగౌడ్, చెనగాని రవిగౌడ్, కొండ యాదగిరి, కొండ శ్రీను, చెవుగోని నాగయ్య, రాచకొండ వెంకన్న, రాచకొండ శ్రవణ్, చెవుగోని వెంకన్న, గుడుగుంట్ల వెంకన్న, ఉయ్యాల సైదులు, పుట్ట చంద్రయ్య, మల్లయ్య, యాదగిరి, బిక్షం, ఉయ్యాల శ్రీను తదితరులు ఉన్నారు.

# జిఎం ఫంక్షన్ హాల్‌ని ప్రారంభించిన బడుగుల లింగయ్య యాదవ్

కేతేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:



భీమవరం గ్రామంలో నూతనంగా కలంచర్ల చిన్న లింగయ్య నిర్మించిన జిఎం ఫంక్షన్ హాల్‌ని శుక్రవారం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ బడుగుల యశ్వంత్‌యాదవ్, మరియు స్థానిక నాయకులు చిమటవెంకన్న, బడుగుల నాగేశ్వర్‌రావు, ఎర్రబోయిన సతీష్ , మాదాసు వెంకన్న, చిముల రవి, మట్టపల్లి లింగయ్య, కలంచర్ల బిక్షం, చిముట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన రేటు లేక టెండర్ వాయిదా

నార్కట్‌పల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 01.09.2023 నుండి 31.08.2024 వరకు వివిధ హెచ్1 హక్కుల కొరకు శుక్రవారం నిర్వహించిన టెండర్ కమ్ వేలం పాటలో కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కు సరైన రేటు రానందున తిరిగి నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా హక్షటల్ నిర్వహణకు ఎవ్వరూ పాల్గొనలేదని, కోడెలు సేకరించుకునే హక్కుకు చీర మల్లేష్ రూ.8,21,116/-లకు, పూలు అమ్ముకొను హక్కుకు కే.సిద్ధార్థ రూ.7,50,55/-లకు కోడ్ చేశారని ఆయన తెలిపారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకురాలు , చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఆలయ సిబ్బంది మరియు టెండర్ దారులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

చిట్యాల, ఆగస్టు 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో చిట్యాల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు శంఖుస్థాపన పనులు మొదలు పెట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. బీసీ బంధు పథకంలో గౌడ సామాజిక వర్గాన్ని చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ం నాయకులు రేగులగడ్డ నర్సింహగౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, పంతంగి కరుణాకర్‌గౌడ్, పబ్బతి సత్యనారాయణ, కూనూరు మల్లేష్‌గౌడ్, మారగోని రమేష్, దంతూరి సైదులుగౌడ్, మేకల సురేష్‌గౌడ్, మేకల అంజన్‌కుమార్‌గౌడ్, కూనూరు మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరిదేవిగా అమ్మవారి దర్శనం

చిట్యాల, ఆగస్టు 18 ప్రభాతవార్త

స్థానిక కనకదుర్గ దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారు



శాకాంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ జిల్లా దేవదాయ, ధర్మదాయ శాఖ కమీషనర్ మహేంద్రకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆచార్యత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వందిరి గీత, బెల్లి సత్తయ్య, సిలివేరు మౌనిక, గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, పోకల అచ్చాలు, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, పాటి మాధవరెడ్డి, పల్లి హనుమంతు, జమాల శ్రీనివాస్‌రెడ్డి, మేరిపల్లి వెంకటేశ్వర్లు, వందిరి సత్యనారాయణ, మధు, శేపూరి యాదయ్య, సిబ్బంది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త

కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాదు ఆర్థిక ఎదుగుదలకు ఎన్నో అవకాశాలున్నాయని వాటిని ఉపయోగించుకుని స్వయం ఉపాధితో ముందుకు సాగాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.గురువారం పట్టణ కేంద్రంలో కోఆప్షన్ సభ్యులు పనునూరి రవీందర్ కుమారుడు అశోక్ నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా షాపును ఆయన ప్రారంభించి అభినందనలు తెలిపారు.వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో పనునూరి దయాకర్, శ్రీనివాస్,రమేష్,బెల్లి దశరథ, శివరాం,బండారు శ్రీనివాసులు తదితర నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# జాతీయ అవార్డుకోసం పోటీలో.... పొనుగోడు


మురుగుకాల్వ నీరు చేరేవద్ద ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత


పాఠశాలలో ఏర్పాటు చేసిన గోబర్‌గ్యాస్ ప్లాంట్

**గరిడేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త** : సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా కేంద్రప్రభుత్వం అందించే జాతీయ అవార్డుకోసం ఎంపికచేసిన గ్రామాలు లక్షసాధనలో పరుగులు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ పథకం కింద జిల్లాలో 15 గ్రామపంచాయతీలను అధికారులు ఎంపిక చేశారు. ఈఅవార్డు గెలుచుకునేందుకు అవకాశాలున్న గ్రామాలుగా జిల్లా 15 గ్రామపంచాయతీలను అధికారులు గుర్తించి ఎంపికచేశారు. ఈఎంపికైన గ్రామాల వివరాలను అధికార యంత్రాంగం కేంద్ర ప్రభుత్వానికి అందచేసింది. ఈపథకం ద్వారా ఉత్తమ అవార్డును పొందాలంటే నిర్దేశించిన లక్ష్యాలను సాధించి సర్వే నిపుణల ద్వారా గుర్తించబడాల్సి వుంది. జిల్లాలో ఎంపికైన గ్రామాలు గరిడేపల్లి మండలం నుంచి పొనుగోడు, తుంగతుర్తి మండలంలో వెంపటి, మోతే మండలంలో సిరికొండ, హుజుర్‌నగర్‌లో వేపల సింగారం, ఆత్మకూర్(ఎస్)లో ఏపూర్, చిలుకూరులో కొండాపురం, ఆత్మకూర్(ఎం)లో పాతర్లపాడ్, పెన్‌పహాడ్‌లో అనంతారం, తుంగతుర్తిలో గానుగబండ, కోదాడులో రెడ్లకుంట,


గోబర్‌గ్యాస్ ద్వారా ఏర్పాటు చేసిన స్టవ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

మునగాలలో గణపవరం, మోతెలో తుమ్మలపల్లి, మద్దిరాలలో రెడ్డిగూడెం, చివ్వెంలలో జి.తిరమలగిరి, నడిగూడెంలో శ్రీరంగపురం బరిలో నిలిచాయి. ఎంపికైన గ్రామాల్లో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేసేందుకు గత 15రోజుల నుంచి అధికార య ంత్రాంగం, సంబంధిత సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.

ఇంటింటికి ఇంకుడు గుంత, సామూహిక ఇంకుడు గుంతలు, ప్రభుత్వ సంస్థల వద్ద, పబ్లిక్ బోర్ల వద్ద, గ్రామ చివరన ఉండే మురుగుకాల్వల వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటు, గోబర్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు లాంటి లక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రామపంచాయతీ పరిధిలోని వార్డుల వారిగా ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసి పనులను ముమ్మరంగా చేస్తున్నారు. గ్రామాల్లో వీటితో పాటు గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్యం లాంటి అంశాలు కూడా పరిగణలోకి తీసుకుంటారని అధికారుల ద్వారా తెలిసింది.

**పోటిలో.....పొనుగోడు :** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామాన్ని ఈపథకానికి అధికారులు ఎంపిక చేశారు. 7వేలకు పైగా జనాభా ఉన్న పొనుగోడు 1445గృహ సముదాయాలు కలిగివున్న పెద్ద గ్రామపంచాయతీగా గుర్తించబడింది. రాజకీయ చైతన్యవంతమైన గ్రామమైన పొనుగోడు ఒకప్పుడు రాజకీయ ఘర్షణలతో హత్యల తో అట్టడికిపోయేది. రాష్ట్రంలోనే సమస్యాత్మక గ్రామాల్లో ఒకటిగా నిలిచిన పొనుగోడు పోలీస్ రికార్డులలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఎప్పుడు చూసిన ఘ ర ్షణతో ఉండే పొనుగోడు ప్రజలకు నిద్దర ఉండేదికాదు. అలాంటి పొనుగోడు నేర చరిత్రను మరిచిపోయే విధంగా గ్రామం అన్ని విధాల అభివృద్ధిపదంలో ముందుకెళ్తుంది. ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న పరిస్థితుల ఆధారంగా జాతీయ అవార్డుకు ఎంపిక చేసే గ్రామాల్లో ఒకటిగా పోటిలో నిలిచిందటే విశేషమే. ఈపథ కంలో భాగంగా గ్రామంలో పోటిలో నిలిచేందుకు అవసరమైన లక్ష్యాలు పూర్తిచేసేందుకు సర్వం సిద్ధమైంది. దీనికోసం 20రోజుల నుంచి ఎంపిడివో వనజ, సర్పం చ జోగు సరోజనీపిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని తీర్చిదిద్దుతున్నారు. పొనుగోడులో 14వార్డులుండగా వివిధ శాఖలకు చెందిన 56మంది అధికారులు పొనుగోడు లోనే తిష్టవేసి పనులను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి వార్డు పరిధిలో 4 గురు అధికారులు పనిచేస్తుండగా వీరిలో ఒకరు మండల లెవల్ అధికారి, మిగిలిన ముగ్గురు గ్రా మస్థాయి అధికారులు వీరితో పాటు ఉపాధి హామి సిబ్బంది, టెక్నికల్ అధికారులు పనుల్లో నిమగ్నమయ్యి పనిచేస్తున్నారు.

**త్వరలో సర్వే బృందం రాక :** జిల్లాలో ఎంపికచేసిన గ్రామాల్లో కేంద్రం నుంచి వచ్చే సర్వే బృందం పరిశీలించనున్నది. రెండు మూడు రోజుల్లో ఈబృందం వచ్చి గ్రామాలను పూర్తిస్థాయిలో పరిశీలించనున్నట్లు సమాచారం. గ్రామాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతలాంటి అంశాలను కూడ పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలిసింది. దీంతో పొనుగోడు గత కొది నెలలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుకెళ్తుండగా ఈపథకంతో మరింత స్వచ్ఛతగా కనిపించేవిధంగా తయారవుతుంది. అధికారుల కష్టం, సర్పంచు శ్రమ వృదా కాకుండ పొనుగోడు గ్రామాన్ని జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు పొందాలని ఆశిద్దాం.


పొనుగోడులో పర్యవేక్షణ చేస్తున్న అధికార యంత్రాంగం

## మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ పట్టణం ఎస్ఎల్‌బిసి వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో క్లాస్ రూమ్‌లో కలియ తిరిగి పనులు పరిశీలించారు. పురుషులు, మహిళల హాస్టల్‌ల భవన నిర్మాణ పనులు పరిశీలించారు. రూ. 117కోట్లు వ్యయంతో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను 6బ్లాక్‌లుగా నిర్మిస్తున్నట్లు, నాలుగు బ్లాక్‌లు జి+3, రెండు బ్లాక్‌లు జి+2 భవనాలుగా నిర్మిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వైద్య మౌళిక సదుపాయాలు సంస్థ డి.ఈ లోక్ లాల్ కలెక్టర్‌కు వివరించారు. ప్రిన్సిపాల్ క్వార్టర్, గెస్ట్ హౌజ్ భవనం జి+3గా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఫస్ట్ ఫ్లోర్‌లో ప్రిన్సిపాల్ క్వార్టర్, రెండవ, మూడవ ఫ్లోర్‌లో రెండు గెస్ట్ హౌజ్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ గ్రౌండ్‌లో ఫ్లోర్‌లో కారిడార్, రూమ్స్ ఫ్లోరింగ్ పనులు పూర్తి అయినట్లు ప్రతి రోజు 450 మంది వర్కర్‌లతో పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు వివరించారు. పురుషుల హాస్టల్ జి+4, మహిళల హాస్టల్ జి+5ఫ్లోర్‌లుగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు 2024 మార్చి వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కొండల్‌రావు, డిసిహెచ్‌ఎస్ డా. మాతృ, తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ డి.ఈ లోక్‌లాల్ తదితరులు ఉన్నారు.

## పైప్‌లైన్ పగిలి వృధాగా పోతున్న భగీరధ నీరు


మిషన్ భగీరధ పైపులైన్ పగిలి వృధాగా పోతున్న నీరు

**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక మిషన్ భగీరధ పైపులైన్ పగిలి నీరు వృధా గా పోతుంది. గత పదిరోజులుగా ఈ పైపులైన్‌లు పగిలి నీరు వృధాగా పోతున్నా సంబంధిత సిబ్బంది పట్టించు కోవడం లేదు. ఇటీవల కాలంలోనే ఈ పైపులైన్ పగిలి నీరు వృధాగా పోతున్న విషయాన్ని స్థానికులు అధికారుల దృష్టికి తేగా మరమ్మతులు చేశారు. మరమ్మతులు సక్రమంగా చేయకపోవడంతో తిరిగి అదే పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సరైన వరా ్షలు కురవకపోవడ ం, సాగర్ కాలువ నీరు రాకపోవడంతో స్థానికంగా కొన్ని ప్రాంతాలలో తాగునీటి ఇబ్బందులు ఎదురొ ్కంటుండగా ఈ పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పోతుం డటంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని పైప్‌లైన్‌కు పకడ్బందీ మరమ్మతులు చేపట్టి నీరు వృదా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అమరుల యాదిలో ముగింపు సభ

### ముఖ్య అతిధిగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ నందు అమరుల యాదిలోసామాజిక చైతన్య యాత్ర ముగింపు సభలో ముఖ్య అతిధిగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరులను స్మరించుకుంటూ సభలు, యాత్రలు నిర్వహిస్తున్న గీత కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయమని అన్నారు. కల్లు గీత సంఘం ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుండి సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు. పాపన్న జీవితం స్ఫూర్తి దాయకమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాపన్న జయంతిని నిర్వహిస్తుందని, వెనకబడిన వర్గాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. గౌడ సోదరులు సర్వాయి పాపన్న చూపిన బాటలో పయనించాలని అన్నారు. అంతకుముందు సూర్యాపేట పబ్లిక్ క్లబ్ నందు కల్లు గీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కలగాని సోమయ్య గీత కార్మిక జెండా ను ఎగురవేశారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు ఎలుగురి గోవిందు, మడ్డి అంజిబాబు మాట్లాడుతూకల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్శ భిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశిని చిన్న మల్లయ్య, పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య, వర్దేళ్ళి బుచ్చి రాములు, బైరు మల్లయ్య తదితర సంఘ నాయకులను స్మరించుకుంటు ఈ యాత్రలు. జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బ గాని బిక్షం కొండ అన్నపూర్ణ బాలగాని రేణుక బోడ పట్ల జయమ్మ జేరిపోతుల కృష్ణ బటిపల్లి నాగమల్లయ్య జిల్లా సహాయ కార్యదర్శి తండ రమేష్, బుర్ర ఎలా గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నోముల వెంకన్న, బెల్లం కొండ ఇస్తారి, మండవ సైదులు, గుండగాని శ్రీనివాస్, దోనేటి పిచ్చయ్య, బొల్లపల్లి శ్రీను అబ్బగాని కాశయ్య, కారింగుల సైదమ్మ, బోడ సైదులు, కప్పల సత్యనారాయణ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కక్కిరేణి నాగయ్య, సూర్యాపేట పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బొమ్మగాని మారయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల సమస్య తీర్చిన ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

– పార్టీల తారతమ్యం లేకుండా సంబరాలు జరుపుకుంటున్న అన్నదాతలు

– బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.5 కోట్ల నిధులు మంజూరు



**గుండాల, ప్రభాతవార్త :** ఎంతోమంది నేతలు ఇలా వస్తూ .. ఇలా పోతూనే ఉన్నారు. ఓట్లు వచ్చినప్పుడెల్లా మీ బ్రిడ్జి నిర్మిస్తాం .. మీ కష్టాలు తొలగిస్తాం .. మీ ఓట్లు మాకు వేయండి అంటూ గ్రామంలోకి వచ్చే నాయకులు ప్రతి ఎన్నికల్లో అడుగుతూనే ఉన్నారు. ఆయన సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందనంగా నిలిచిపోయింది. దశాబ్ధాల తరబడి నుండి ప్రజలను వెంటాడుతున్న బ్రిడ్జి నిర్మాణ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పట్టుబట్టి సీఎం కేసిఆర్ దృష్టి తీసుకుపోయి తక్షణమే రూ.3.50 కోట్లు నిధులను మంజూరు చేయించారు. ఇది ఎక్కడో కాదు గుండాల మండలం తుర్కలశాపురం గ్రామంలో దశాబ్ధాల తరబడి నగిలిపోతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో ఆ గ్రామ ప్రజానీకం పార్టీల తారతమ్యం లేకుండా సంబరాలు జరుపుకోవడంతో పాటు సీఎం కేసిఆర్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహంచి సంబురాలు జరుకున్నారు. ఏ కొద్దిపాటి వర్షం వచ్చినా తుర్కలాషాపురం గ్రామం నుండి వయా బంజరబావి మీదుగా బండ కొత్తపల్లి వెళ్ళే దారి మధ్యలో గల బిక్కేరు వాగు పొంగిపొర్లుతుండడంతో ఈ దారి గుండా వెళ్ళే ప్రజలు అష్టకష్టాల పాలువుతున్నారు. గత్యంతరం లేక వాగు అవతలున్న మూగజీవాలను కాపాడుకోవడానికి పరిసర రైతులు గుండాల వయా గంగాపురం మీదుగా తిరిగి వెళ్ళి కాపాడుకోవాల్సి దుస్థితి నెలకొన్నది. ఇంతటి సమస్యల సుడిగుండం మధ్య నలిగిపోతున్న ప్రజలు కన్నీళ్ళును శాశ్వతంగా తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణానికి ఎన్ని కోట్లు అయినా పర్వాలేదు .. బ్రిడ్జి నిర్మిస్తానని, స్థానిక ప్రజానీకానికి ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ఇటీవల సీఎంను నేరుగా కలిసి అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయడంతో పాటు సాక్షాత్తు అందుకు నిధులు మంజూరైనట్లు జీవో ఉత్తర్వులు జారీ చేయడంతో ఒక పండుగ వాతావరణంలో తుర్కలాశాపరం గ్రామంలో ప్రజలు సంబురాలు జరుపుకుని ఇతర గ్రామాలకు ఆదర్శప్రాయంగా నిలిచారు. జెండాలను ఎజెండాలను పక్కకు పెట్టి పార్టీల దారుత మన లేకుండా శాశ్వతంగా బ్రిడ్జి నిర్మాణ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి తమ రుణం తీర్చుకుంటామని స్థానిక గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు.



# బహుజనుల ఆత్మగౌరవానికి ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : కలెక్టర్



**భువనగిరి ప్రభాతవార్త :** బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టరు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా నాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, ఇడి ఎస్‌సి కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, బిసి కుల సంఘం నాయకులు ఏశాల అశోక్, కొత్త నర్సింహ్మ, అధికకం లక్ష్మినారాయణ గౌడ్, బోలగాని జయరామ్ గౌడ్, కడారి వెంకటేశ్, మాటూరి అశోక్, బట్టు రామచంద్రయ్య, శివనాగేశ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ టి.అనూరాధ, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు, ప్రజలు, జిల్లా అధికారులు, అనధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# డెంగ్యూ ర్యాపిడ్ టెస్ట్ కిట్ ద్వారా జ్వరబాధితులకు పరీక్ష నిర్వహించాలి

– మాన్యంచెల్క అర్బన్ హెల్త్‌సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నల్లగొండటౌన్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త :** నల్లగొండ పట్టణంలోని మాన్యంచెల్క అర్బన్ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మాన్యం చెల క అర్బన్ ఆస ్పత్రిలో రోగులతో, డాక్టర్లతో మాట్లాడారు. డెంగూ య కేసులు ఎన్ని నమోదయ్యాయని తెలుసుకునా న్నరు. రెండు కేసులు వచ్చినట్లు డాక్టర్ తెలిపారు. రోగులకు చికిత్స చేసి పంపించినట్లుగా తెలపగా వారి ఆరోగ్య పరిస్తితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని వైద్య చికిత్స అందించాలన్నారు. జ్వరంతో ఆస్పత్రికి వచ్చిన గుర్రంపోడ్ మండలం పిట్టలవానిగూడెంకు చెందిన ఎల్లమ్మతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని రోజుల నుండి జ్వరం వచి ్చంది. గుర్రంబోడ్ నుండి ఇక్కడికి వచా ్చవా అని అడిగారు. నల్లగొండలోని కొడుకు వద్దకు వచా ్చ ను జ్వరం చూపిద్దామని ఆస్పత్రికి వచ్చాను అని తెలిపింది. డెంగ్యు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, దోమ లార్వా పెరగకుండా ఇంటిలో వస్తువుల్లో, కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ రాపిడ్ కిట్ ద్వారా ఎల్లమ్మకు పరీక్ష నిర్వహించారు. శాంపిల్‌ను తెలంగాణ డయాసి ్టక్ హబ్‌కు పంపాలన్నారు. డెంగ్యూ రాపిడ్ కిట్‌లను ఉపయోగించి జ్వరంతో వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌పరిధిలోని వివిధ శాఖల మహిళ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అట్టి మహిళల జాబితా తయారుచేసి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కొండల్‌రావును ఆదేశించారు.

# నూతన తహాశిల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

నార్కట్‌పల్లి, ఆగస్టు 18

ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల నూతన తహాశిల్దార్‌గా బి.పద్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం నాయబ్ తహాశిల్దార్‌గా విధులు నిర్వహించిన ఆమె పదోన్నతిపై మండల తహాశిల్దార్‌గా బదిలీ అయ్యారు. నూతన తహాశిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు వివిధ శాఖల అధికారులు , సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** బహుజన రాజ్యాధికారి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిసి అభివృద్ధి సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ అఫ్సర్, సత్తయ్య గౌడ్, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా గృహలక్ష్మి లబ్దిదారులను ఎంపిక చేయాలి

– గొర్రెల పంపిణీ లక్ష్యాలను సకాలంలో పూర్తిగావించాలి

– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**ప్రభాతవార్త సూర్యపేట :** పారదర్శకంగా గృహలక్ష్మి లబ్దిదారులను ఎంపిక చేయాలని, గొర్రెల పంపిణీ లక్ష్యాలను సకాలంలో పూర్తిగావించాలని, ఈనెల 26న కోటి మొక్కలు నాటేందుకు కట్టుదిట్టమైన కార్యాచరణను రూపొందించాలని, ప్రణాళికబద్దం గా ప్రభుత ్వ కార ్యక్రమాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదరి ్శ శాంతికుమారి అన్నారు. శుక్ర వారం హైద్రాబాద్ నుండి రా ష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఆసరా పింఛన్ల బదిలీ సత్వరమే జరిగేలా చూడాలన్నారు. సోషల్ వెల్ఫేర్‌శాఖ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ త్వరితగతిన పూర్తిగావించా లన్నారు. క్షే త్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్లను వార ం రోజుల్లో మ ంజూరు చేయాలన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ పత్రాలు ఈనెల 15నాటికి పంపిణీ చేయాలన్నారు. ఈనెల 26న నిర్వహించే ప్లాంటేషన్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాలొ ్గని విజయవంతం చేయాలన్నారు. గొర్రెల యూనిట్ల కొనుగోలు వేగవంతం చేసి లబ్ ్దదారులకు పంపిణీ చేయాలన్నారు. బిసి కుల వృత్తులవారికి రూ.లక్ష ఆర్థిక సహాయం మొదటి దశలో మంజూరైన నిధులను లబ్దిదారులకు అందించాలన్నారు. మైనార్టీల సంక్షేమంలో భాగంగా రూ.లక్ష ఆర్థిక సహాయం, జనాభా ప్రాతిపదికన జిల్లాలకు నిధులు విడుదల చేశామని పేరొ ్కనా ్నరు. పెండింగ్ కారుణ్య నియామకాల భర్తీ వారంరోజుల్లో పూర్తి చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 14లక్షల 40 వేల దరఖాస్తులు వచా ్చయని, ఇప్పటి వరకు 5లక్షల 44వేల దరఖాసులు క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తయిందని, అర్హులను ఎంపికచేసి జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఆమోదం పొంది మంజూరు చేయాలన్నారు. 61 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ధృవీకరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన ్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఎ.వెంకటరెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ప్రియాంక, డీఆర్‌డిఏ పిడి కిరణ్‌కుమార్, జడ్‌పి సీఈవో సురేష్‌కుమార్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్ధార్ పాపన్నగౌడ్ జయంతి

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 19 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరై పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాపన్నగౌడ్ అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అయన వెంట మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు. జేరిపోతుల రాములుగౌడ్, వస్కుల మట్టయ్య, దుర్గయ్య, ఖాసీ, మాలమహానాడు జాతీయ నాయకులు తాళ్లపల్లి రవిలున్నారు. అదే విధంగా గౌడ సంఘం, బిసి సంఘం నాయకుల అధ్వర్యంలో శుక్రవారం సర్ధార్‌పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిఎల్అర్ మాట్లాడుతూ గౌడ సంఘం భవనానికి తనవంతు వెయ్యి బస్తాల సిమెంట్ ఇస్తాని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, గుండు నరేందర్‌గౌడ్, పోలగాని వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్, రాములు, సాయి, శ్రీను, హరినాథ్, హన్మంతునాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అయన వెంట నాయకులు పొదిల శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, తలకొప్పుల సైదులుమాదిగలున్నారు.




## శరణ్యగ్రీన్‌హోమ్స్‌లో చోరీ

**12 తులాల బంగారం అపహరణ**

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 18 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని శరణ్యగ్రీన్‌హోమ్స్ కాలనీలో గురువారం రాత్రి దొంగలు రెచ్చిపోయారు. తాళాలు వేసిన రెండేళ్లలో చోరికి పాల్పడి ఓ ఇంటిలో 12 తులాల బంగారం అపహరించకపోయారు. శరణ్యగ్రీన్‌హోమ్స్ కాలనీలో నివాసముంటున్న రైల్వే ఉద్యోగి చెరుపల్లి శ్రీనివాస్‌రావు భార్య పుట్టింటికి వెళ్లగా అతను గురువారం రాత్రి విధులకు వెళ్లారు. అదే రాత్రి గుర్తు తెలియని దుండగులు ప్రధాన ద్వారం గడి విరగొట్టి లోనికి ప్రవేశించి బీరువాను తెరిచి 12 తులాల బంగారం అపహరించకపోయారు. అదే కాలనీలో మరో ఇంట్లోకి ప్రవేశించారు. శుక్రవారం సదరు ఇంట్లో గృహ ప్రవేశం ఉండడం గమనార్హం. దీంతో అ ఇంట్లో ఏమి లభించకపోవడంతో దొంగలు వెనుతిరిగి పోవడంతో ఇంటి యాజమానులు ఊపిరి పీల్చుకున్నారు. చోరీపై పోలీసుల ఫిర్యాదు చేయడంతో నల్లగొండ నుండి క్లూస్‌టీమ్ వచ్చి అధారాలు సేకరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సిఐ నర్సింహ్మారావు తెలిపారు.

## అర్హులందరి సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**-బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రావు**

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 19 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ అర్హులందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, దళిత గిరిజన బిసి బంధు పథకం, గృహలక్ష్మి పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, లచ్చిరెడ్డి, రమేష్, పురుషోత్తంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శేఖర్, సరిత, బంటు గిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్**

*మోతె, ఆగస్టు 18, ప్రభాతవార్త:*



ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం, రైతు సమీకృత మార్కెట్, జిల్లా ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంగా మోతె మండలం నుండి సుమారుగా 10,000 మందికి పైగా సభకు వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, యూత్ అధ్యక్షులు జానీ పాషా, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, నాయకులు నవిలే రామకోటయ్య, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ వాసంశెట్టి రమేష్, ఎంపీటీసీలు, సంద్ర పద్మమధు, పగడాల విద్యావతి వెంకటరెడ్డి, సీతారాములుగౌడ్, దోసపాటి నరేష్, రైతు సమన్వయ సమితి సభ్యులు కొండ వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు ఇండ్ల వెంకటేష్, సాజ్యానాయక్, కిత శేఖర్, చింతలపాటి రవి, దేవయ్య, చంటి పడిశాల వెంకటేష్, పజ్జురి, శ్రీశైలం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీక

*మోతె, ఆగస్టు 18, ప్రభాతవార్త:*



తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతికగా నిలిచారని జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలో పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయం అన్నారు. పాపన్నగౌడ్ ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రతి గౌడ సభ్యులు కంకణ బద్ధులై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొడ్డు సాలయ్య, మండల అధ్యక్షులు మామిడి సీతారాములుగౌడ్, ఉపాధ్యక్షులు చింతలపాటి రవి, మండల ప్రధాన కార్యదర్శి వెంకన్నగౌడ్, సభ్యులు జగన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## మొదలైన గృహలక్ష్మీ ఇంటింటి సర్వే

*మోతె, ఆగస్టు 18, ప్రభాతవార్త:*

మండలంలోని పలు గ్రామాల్లో గృహలక్ష్మి దరఖాస్తు చేసుకున్న గ్రామాల్లో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. తుమ్మలపల్లి గ్రామంలో డిప్యూటి తాసిల్దార్ సూరయ్య ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు దారుని ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరిస్తూ దరఖాస్తుదారుని వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో తెలుసుకుంటూ సర్వే చేస్తున్నామని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల పేర్లనుపై అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. గ్రామసర్పంచ్ వాసంశెట్టి రమేష్, గ్రామకార్యదర్శులు సతీష్‌రెడ్డి, సిందు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి విద్యాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

**-టిఎస్‌యూటిఎఫ్ డిమాండ్**

*మిర్యాలగూడ రూరల్, అగస్టు 19 ప్రభాతవార్త*

అవినీతి విద్యాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల అక్రమ డిప్లేషన్లకు వ్యతిరేకంగా శుక్రవారం మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు సర్థుబాటు చేయాలని, విద్యార్థులు లేని పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులును విద్యార్థులు ఉన్న పాఠశాలలకు సహేతుకంగా సర్థుబాటు చేయాలని డిమాండ్ చేశారు. కొందరు విద్యాధికారులు అవినీతికి పాల్పడుతూ తమకు అనుకూలంగా ఉన్న ఉపాధ్యాయులకు అక్రమ డిప్లేషన్లు ఇస్తూ డిప్లేషన్ల పేరుతో అవినీతికి పాల్పడుతున్నట్లు అరోపించారు. దీని వల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, రాష్ట్ర సోషల్‌మీడియా కన్వీనర్ బి.శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, చినవెంకన్న, విజయలక్ష్మి, సురేందర్‌రెడ్డితో పాటు అమరయ్య, పాల్వాయి శ్రీనివాస్, డివిజన్ పరిధిలో ఉన్న మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.



# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**సూర్యాపేట,ఆగస్టు 18,ప్రభాతవార్త :**
నాటి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకోవడం ద్వారా శ్రీ సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ మొదటి బహుజన వీరుడుగా నిలిచాడని సూర్యాపేట కల్లుగీత పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షులు రాపర్తి పెద్ద శ్రీనివాస్ గౌడ్ అన్నారు శుక్రవారం శ్రీ సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 373 వ జయంతి పురస్కరించుకొని స్థానిక పిఎస్ఆర్ సెంటర్ లో గల గీతా పారిశ్రామిక భవనంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ 13 నెలల పాటు గోల్కొండ ఖిల్లా ను స్వాధీన పరుచుకుని నాటి మొగల్ చక్రవర్తుల అరాచక పాలనకు అంతమొందించాడని ఆయన అన్నారు ఎంత కాలం పాలించింది అని కాకుండా బహుజన రాజాని స్థాపన ధ్యేయంగా సర్వాయి పాపన్న గౌడ్ ముందుకు వెళ్లాడని ఆయన అన్నారు విజయం సాధిస్తేనే చరిత్రలోకి అడుగుపెడదామని కానీ నాటి పాలకుల దురగాథల వల్ల చక్రవర్తిగా గుర్తింపు లేక సర్వాయి పాపన్న ఒక దోపిడి దొంగగా నాటి పాలకులు చిత్రీకరించారని వాపోయారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినాక సర్దార్ పాపన్న జయంతి వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందని ఆయన కొనియాడారు ఆ అమరవీరుడి చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట కల్లుగీత సహకార సంఘం ఉపాధ్యక్షులు ఎలుగురి గోవిందు ప్రధాన కార్యదర్శి గుండ్లగంటి కృష్ణ కోశాధికారి కక్కిరిని



సత్యనారాయణ డైరెక్టర్లు పోలిశెట్టి వెంకన్న బొమ్మగాని చినమారయ్య అయితే గాని జనార్ధన్ ఎలుగురి లక్ష్మమ్మ కప్పల శశిరేఖ తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగయ్య గౌడ్ కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అనంతుల యాదగిరి గౌడ సంఘం నాయకులు బైరు వెంకన్న గౌడ్ బూర బాల సైదులు రాపర్తి సత్తయ్య టైసన్ శ్రీనివాస్ గుణగంటి రాంబాబు కెక్కిరేణి ఆనంద్ రాపర్తి రాము పాల్గొన్నారు.

# దశాబ్ది కాలంలో మా పేదల బతుకులు మారలేదు

**సూర్యాపేట,ఆగస్టు 18,ప్రభాతవార్త:**
దశాబ్ది కాలంలో మా పేదల బతుకులు మారలేదని సూర్యాపేట జిల్లా కేంద్రంలో జన సేవా సమితి ఆఫీసులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తగుళ్ళ జనార్దన్ యాదవ్ జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్నా, నేటికీ బడుగు బలహీన వర్గాల బతుకులు మారలేదని, వారి బతుకులు శోకసముద్రంలో ఉన్నాయని మండి పడ్డారు. ఈనెల 20వ తారీకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా, మలిదశ ఉద్యమకారులకు వారిని కలిసి మా బాధలు చెప్పుకునే అవకాశం, మంత్రి కల్పించాలన్నారు. ఎందుకంటే తెలంగాణ వచ్చిన తర్వాత ఇంటికో ఉద్యోగం వస్తదనుకున్నాము కానీ రాలే,



నిరుద్యోగ భృతి వస్తదనుకున్నాము కానీ రాలే, కేజీ టు పీజీ ఉచిత విద్య అందుతుందనుకున్నాము కానీ అందలే, సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వస్తది అనుకున్నాము కానీ రాలే, విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్లు వస్తాయనుకున్నాము కానీ రాలే, ప్రభుత్వ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు వస్తాయనుకున్నాము కానీ రాలే, దళితులకు మూడెకరాల భూమి వస్తది అనుకున్నాము కానీ రాలే, దళిత బంధు వస్తుది అనుకున్నాము, ఆ తర్వాత బీసీ బందు, ఆ తర్వాత ముస్లిం బందు వస్తది అనుకున్నాము కానీ రాలే, డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాలే, ఇల్లు జాగకు మూడు లక్షలు రాలే, రైతులకు ఉచిత ఎరువులు ఇస్తాము అన్నారు ఇవ్వలే, యాదవులకు గోర్లు ఇస్తామన్నారు ఇవ్వలే, ముదిరాజులకు నాణ్యమైన చేప పిల్లను ఇవ్వలే, స్థానిక ఎలక్షన్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించారు, గిరిజనులకు 10% రిజర్వేషన్లు రాలే ,ముస్లిం మైనార్టీలకు 12% రిజర్వేషన్లు రాలే, ఉద్యమకారుల మీద నిర్బంధాలు, కేసులు ఆగలే, మహనీయుల విగ్రహాలు ఎక్కడ పెట్టాలే, ఇట్లా చెప్పుకుంటా పోతే అనేకం ఉన్నాయని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో జన సేవా సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెరుగు సరేష్, టి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కోలా కరుణాకర్, శ్యామ్, లింగస్వామి, విక్రమ్, రవి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# చీమకు కూడా హాని చేయని వ్యక్తి తొగరు గోవర్ధన్



**పెన్‌పహాడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త**
ఎవరికీ హాని చేయని మంచి మనిషి తొగరు గోవర్ధన్ అని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని భక్తళాపురం గ్రామ ఉపసర్పంచ్, ఆదర్శ రైతు తొగరు గోవర్ధన్ అకాల మరణం చెందిన సందర్భంగా వారి భౌతికకాయంపై సిపిఎం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లుతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా పలుకరించే, చీమకు కూడా హాని చేయని మంచి మనిషి గోవర్ధన్ అన్నారు. ధనిక రైతు కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి ఊరి మీద మమకారంతోనే ఊర్లోనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ పాఠశాల అభివృద్ధికి, పేద పిల్లల కోసం ఎంతో కృషి చేశాడన్నారు. 2006లో గ్రామపంచాయితీ సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్లు, ఫించన్లను రంగయ్యగూడెం, భాగ్యతండాలకు అందించేందుకు కృషి చేశారన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామానికి మంచి నీళ్ల కొరకు రైతులను ఒప్పించి ప్రైవేట్ బోర్ల ద్వారా నీటిని సరఫరా చేయించే వారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొగరు కరుణాకర్, సర్పంచ్ తొగరు లింగయ్య, ఏపీవో ఇరుగు నాగయ్య, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, జీపీఎంఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, అంజయ్య, బంధుమిత్రులు, ఆయన అభిమానులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భీంజా నాయక్ మృతికి సంతాపం



**పెన్‌పహాడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మేగ్యా తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆంగోతు భీంజా నాయక్ మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్‌రావులు సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.పందిరి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## బీజేపీకి నరేష్ గౌడ్ రాజీనామా

**సూర్యాపేట,ఆగస్టు 18,ప్రభాతవార్త :**
బీజేపీ పార్టీ క్రియా శీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు,ట్రస్మా పట్టణ అధ్యక్షులు, జై గౌడ ఉద్యమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన శేషగాని నరేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు 2018లో బిజెపి పార్టీలో చేరానని అప్పటినుండి అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నట్లు తెలిపారు. ఇప్పుడు సొంత పనుల వల్ల పార్టీ అభివృద్ధికి ఇచ్చే సమయం లేనందున రాజీనామా చేసినట్లు తెలిపారు. సహకరించిన సంకినేనికి ధన్యవాదములు తెలుపుతూ రాజీనామాను అమోదించాలని కోరారు.సూర్యాపేటలో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కన్నులారా చూస్తూ ఒక విద్యా వంతునిగా ప్రతిపక్ష పార్టీలో ఉండి అభివృద్ధి నిరోధకుడుగా ఉండలేక పోతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

సూర్యాపేట వార్త

## పోలీసులపై అనుచిత వ్యాఖలు చేసిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వినతి



**పెన్‌పహాడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త**
భాద్యతాయుతమైన పదవిలో ఉన్న మల్కాజ్‌గిరి ఎంపి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ వెంటనే రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం పోలీస్ రిటైర్డ్ సంఘం అధ్యక్షుడు దాచేపల్లి సుధాకర్ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వంలో పోలీసుల అంతు చూస్తామని డైరీలో పలువురి పోలీసుల పేర్లు రాసుకున్నామని పేర్కొనడం సరైంది కాదన్నారు. శాంతి భద్రతల పరిర క్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న పోలీసులపై వ్యక్తిగతంగా కక్ష పెంచుకోవడం సరికాదన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



**పెన్‌పహాడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త**
మండల పరిధిలోని లింగాల గ్రామంలో సర్పంచ్ మామిడి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ్ కులాలతో పాటు బహుజన కులాలకు రాజ్యాధికారం కోసం సర్ధార్ సర్వాయి పాపన్న ఎంతో కృషి చేశారన్నారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా మండలంలోని అనంతారం గ్రామంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సభకు పార్టీలకతీతంగా తరలిరావాలి

**పెన్‌పహాడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త**
ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఎం కెసిఆర్ ప్రగతి నివేదన సభకు పార్టీలకతీతంగా తరలిరావాలని మండల ఇంచార్జి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం, దోసపహాడ్, అనాజిపురం, దూపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతి, పరంధాములు, మామిడి అంజయ్య, పొదిల నాగార్జున, కట్ల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేట సిగ లో మరో వినోద వేదిక

**సూర్యాపేట,ఆగస్టు 18,ప్రభాతవార్త :**
డిమార్ట్ ఆవరణ లో మూడు స్క్రీన్ల తో కూడిన ఏషియన్ మల్టీప్లెక్స్ ను ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధి లో దూసుకుపోతున్న సూర్యాపేట సిగ లో మరో వినోద వేదిక వచ్చి చేరింది.. సినీ ప్రియులకు ఇది నిజంగానే గుడ్ న్యూస్. సూర్యాపేట లో మూడు స్కీన్ లతో కూడిన ఏషియన్ మల్టీప్లెక్స్ ను మంత్రి జగదీష్ రెడ్డి ప్రారంభించారు.ఇప్పటికే డీ మార్ట్ మాల్ గా, అటు మల్టీ ప్లెక్స్ గా దీన్ని రూపొందించారు. హైదరాబాద్‌లో మల్టీ ప్లెక్స్‌లను మించి ఈ నిర్మాణం ఉంది. సకల సదుపాయాలతో ఓ రేంజ్‌లో దీన్ని రూపొందించామని యాజమాన్యం తెలిపారు. మల్టీ ప్లెక్స్ ను ప్రారంభించిన మంత్రి కాసేపు జైలర్ సినిమా ను వీక్షించారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

## -పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ సునీత

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. అన్ని రంగాల్లో తెలంగాణాను సీఎం కేసిఆర్ అభివృద్ధి చేస్తున్నారని, చిన్ని చిన్న గూడెంలు, తండాలను గ్రామపంచాయతీలుగా చేయడం తో పాటు, జిల్లాలను ఏర్పాటు చేస్తు కున్నామని, స్లాట్ బుక్ చేసుకుంటే తహసిల్దార్ కార్యా లయంలో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులు బాటు చేశారని, ధరణితో రైతులు భూములను రక్షించేలా సీఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని, అక్రమాలు జరగకుండా ఆస్తిని కాపాడుకునేందుకు ధరణి పథకం ద్వారా డిజిటల్ పాస్ పుస్తకాలు ఇచ్చారని, ధరణిని రద్దు చేస్తామని కాంగ్రెస్ చేబుతుందని, రైతులను ఆగం చేసేలా కాంగ్రెస్ వ్యవహారిస్తుందని అన్నారు. బిజేపీ రైతుల బోర్ల మోటార్లకు మీటర్లు పెట్టాలని ఆలోచన చేస్తుందని, ఇది దుర్మార్గమైన చర్య అని, ఒకప్పుడు రైతులు అనేక బాధలు పడ్డారని, ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, కానీ నేడు సీఎం కేసిఆర్ వచ్చిన తరువాత రైతులు ఆనందంగా పంటలు పండిస్తున్నారని, ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కళాశ్రాల ఏర్పాటు చేసి డాక్టర్లను ఎంతో మందిని తయారు చేస్తున్నారని, ప్రస్తుతం 25.35కోట్ల మెట్రిక్ టన్నుల పంటలను పండిస్తున్నారని, ప్రతి చోట గోదాంలను నిర్మాణం చేస్తున్నారని, దేశానికి బువ్వపెట్టే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందని అన్నారు. మళ్ళీ కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే మరిన్ని పథకాలు వస్తాయని, ప్రజలు సంతోషంగా ఉంటారని, ప్రాజెక్టులు నిర్మాణం చేస్తే కాంగ్రెస్, బిజేపీలు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలను రెచ్చగొడుతున్నారని, అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని, మహారాష్ట్రలో కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ గొప్పగా అభివృద్ధి జరిగిందని ఇతర రాష్ట్రాల నేతలు వచ్చి కితాబు ఇస్తున్నారని, భవిష్యత్తులో కరువు రాకూడదని గంధమల్లను 4.5 టీఎంసీలు సామర్థ్యం తో రిజర్వాయర్ చేయాలనేది నా కోరిక అని, గంధమల్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నష్టపోకుండా నిర్మాణం చేసేలా కృషి చేస్తానని, కరువు నేలాగా ఉన్న ఆలేరును గోదావరి జలాలు తీసుకువచ్చి సస్యశ్యామలంగా చేస్తున్నానని అన్నారు. ప్రతి ఇంటిలో ఆదాయంతో పాటు పని ఉండాలని, ఆరోగ్యంగా ఉండాలని, చదుకోవాలనేది సీఎం కేసిఆర్ ఆలోచన అని, అప్పుడే బంగారు తెలంగాణగా నిర్మాణం జరుగుతుందని, తెలంగాణకు సీఎంగా కేసిఆర్ ఉన్నారు కాబట్టే ఇంత గొప్పగా అభివృద్ధి జరుగుతుందని, పాత, కొత్త అనే అభిప్రాయం లేకుండా చెరువులో ఉండే నీళ్ళలా కలిసి పోవాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యేగా ఉన్న తనతో మాట్లాడవచ్చునని అన్నారు.

# వలిగొండ మండలానికి ప్రభుత్వ అంబులెన్స్ మంజూరు

*వలిగొండ, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్పించేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం వలన అత్యవసర సేవలను అందించ లేకపోవడంతో తిరిగి ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా సేవలం దించేందుకు కొత్త వాహనాలను విడుదల చేశారు. అందులో భాగంగా వలిగొండ మండలానికి మంజూరు అయిన వాహనాన్ని శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి ప్రారంభించడంతో మండలంలో కూయ్యి కూయ్యి అంటూ 108 వాహనం రోడ్డు ఎక్కడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రజల ఆరోగ్యం కోసం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, స్థానిక ప్రాథమిక వైద్యురాలు జ్యోతి, ఆరై మొర్రి రాజేశ్వర్, సూపరింటెండెంట్ సువర్ణ, 108 సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

*గుండాల, ప్రభాతవార్త :*




గుండాల మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరిగౌడ్, జైగౌడ్ ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి గూడ మధుసూదన్‌గౌడ్‌లు మాట్లాడుతూ .. సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్ని కులాలను, వర్గాలను కలుపుకుని గోల్కొండ కోటను భువనగిరి కోటతో పాటు అనేక కోటలను జయించి యోధుడు పాపన్నఅని, సెప్టెంబర్ నెలలో గుండాల మండల కేంద్రంలో సర్ధార్ పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణను చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మికసంఘం మండల అధ్యక్షులు సుధగాని రామచంద్రయ్యగౌడ్, స్థానిక సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, మండల కో.ఆప్షన్ నెంబర్ ఎం.డీ.షర్పోద్దిన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరికత్తుల శ్రీనివాస్‌గౌడ్, సీపీయం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, పొడిశెట్టి వెంకన్న, వల్లందాస్ ప్రభాకర్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం శ్రీకాంత్, యమగాని బాలయ్య, గంగాపురం రమేష్, బత్తిని స్వామిగౌడ్, యమగాని కిష్టయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*భువనగిరి ప్రభాతవార్త:*

ఒక కోటి నలభై ఐదు లక్షల రూపాయలతో వ్యయంతో చేపట్టదలచిన భువనగిరి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రహరీ గోడ పనులను స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే పైళ్ల శేకర్‌రెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి పలుసార్లు చేసిన విజ్ఞప్తుల మేరకు బీబీనగర్ మండలం గూడూరు గ్రామ పరిధిలో 17 ఎకరాల స్థలాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు ప్రభుత్వం కేటాయించింది. విశాలమైన మార్కెట్ యార్డ్ కోసం ఎదురుచూస్తున్న రైతుల ఆశలు త్వరలో నెరవేరనున్నాయి. త్వరలోనే మార్కెట్ యాడుకు సంబంధించిన పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులో తీసుకొస్తామని చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, జిలాల బీఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వెల్దుర్తి రఘునాథ్, నాయక్, గూడూరు గ్రామ సర్పంచ్ బాల్‌రెడ్డి, గూడూరు జడ్పిటిసి ప్రణీత తదితరులు పాల్గొన్నారు.







# తొంట భాస్కర్‌కు ఘనసన్మానం

*మోత్కూరు ప్రభాతవార్త:*



108 సర్వీస్‌లో ఉత్తమ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ)గా ప్రశంసా పత్రాన్ని అందుకున్న తొంట భాస్కర్‌ని శుక్రవారం అభినందిస్తూ 108 ఆఫీస్‌లో జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సి సెల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు చెడిపెల్లి రఘుపతి, దాసరి నరేష్ బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి, జిట్ట సాయికుమార్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, దాసరి నవీన్‌కుమార్ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్, బచ్చలకూరి సాగర్, దాసరి ఎలెందర్, పైలట్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు

*మోటకొండూరు ప్రభాతవార్త:*



పేదల శ్రేయస్సు కోసమే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని జెడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా అన్నారు. దిలావర్పూర్, మాటూరు ఇక్కుర్తి, అమనబోలు తేర్యల గ్రామాలలోని 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చొప్పరి మాధవి మహేందర్, స్వప్న స్కైలాబ్ రెడ్డి, చామకూర అమరేందర్‌రెడ్డి, పంజాల సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణంరాజు, పన్నాల నవీన్‌రెడ్డి, పైళ్ల పాండురంగారెడ్డి, సెక్రటరీ జనరల్ ఎర్ర మల్లేష్, సిరిపురం భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో నగలు, నగదు చోరీ

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలోకి చొరబడి 60 వేలు విలువైన వస్తువులు నగదును ఎత్తుకెళ్లిన సంఘటన జరిగింది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోందుగుల గ్రామానికి చెందిన గొల్లూరి ఉప్పలయ్య ఈనెల 12వ తేదీన ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లోని తన కొడుకు దగ్గరకు వెళ్లి గత రాత్రి తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం పగిలి ఉంది. 50 తులాల వెండి, కొంత నగదును దొంగలు దోచుకెళ్లారు. అలాగే తాళాలు వేసి ఉన్న ఇప్ప సురేష్ ఇంటిలో నుడి 7 తులాల వెండి, అయిలయ్య ఇంటి నుండి 15 తులాల వెండిని దొంగలు దోచుకెళ్లారు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీనగర్ 1వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్న క్రమంలో డ్రైనేజీ కాల్వ కోసం జేసీపీతో కాలువ తొవ్వుతున్న క్రమంలో సుమారు 100 సంవత్సరాలు పైబడిన వేపచెట్టు వేర్లకు తెగి కూలిపోవడం జరిగింది. ఈ సమయంలో ఈ దారి వెంబడి ఎవ్వరూ రాకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం కానీ, ఎలాంటి ఆస్తీ నష్టం కానీ జరగలేదు. సమాచారం తెలిసిన వెంటనే యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకుల సుధాహేమేందర్‌గౌడ్ అక్కడికి చేరుకుని ఘతన స్థలాన్ని పరిశీలించారు. ఇంకా ఇలాంటి ప్రమాదకర స్థితిలో ఉన్న చెట్లు ఏమైనా ఉంటే వాటిని పరిశీలించి తొలగించాల్సిందిగా ంబంధిత ఫారెస్టు అధికారులకు యాదాద్రి మున్సిపల్ చైర్మన్ కోరారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయం

తుంగతుర్తి 18 ప్రభాతవార్త

పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన తెలంగాణ తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని మండల సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ 16వ శతాబ్దంలోనే పేద ప్రజలను పీడిస్తున్న దొరలను పెత్తందారులను వ్యతిరేకంగా బహుజన పునాది వేసిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు



కృషి చేయాలన్నారు. త్వరలో మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. గౌడ సంఘం నాయకులు గుండగాని రాములు, పులుసు యాదగిరి, తునికి సాయిలు, యాదగిరి, శ్రీనివాస్, వెంకన్న, సంతోష్, జలేందర్, దుర్గయ్య, బహుజన నాయకులు తాడికొండ సీతయ్య, రవికుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నూతనకల్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసిన అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్య గౌడ్ మాట్లాడుతూ దొరల ఆరాచకాలను దౌర్జన్యాలను ఎదిరించిన పోరాట యోధుడు పాపన్న అని ఆయన ఆశయ సాధనకు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, రామన్న, సైదులు, ప్రభాకర్‌గౌడ్, ముత్తయ్య, మల్లయ్య, వెంకన్న, లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నూతనకల్ 18 ప్రభాతవార్త



ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సిఎం కెసిఆర్ ప్రారంభించి అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ప్రజలను తరలించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కి పరమేష్, ఆలయ చైర్మెన్ కనకటి పల్ల వెంకన్న, ఉప సర్పంచ్ మన్యం రమేష్, మధు, శ్రావణ్, శ్రీకాంత్, నరేష్, సతీష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

మద్దిరాల 18 ప్రభాతవార్త



సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి యాదగిరి, పోలుమల్ల గ్రామ సర్పంచ్ భవాని లింగరాజు, ఉపేందర్, ఉప్పలయ్య, వెంకన్న, మల్లయ్య, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

తిరుమలగిరి 18 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు అంబటి మహేష్ మాట్లాడుతూ బహుజనులను రాజ్యాధికారమే లక్ష్యంగా భూస్వాములను తరిమికొట్టి రాజ్యాన్ని స్థాపించడం కోసం గౌడ ఇంటిలో పుట్టిన సైన్యాన్ని తయారు చేసుకోని రాజులకు వ్యతిరేకంగా బహుజనులపై జరుగుతున్న అణిచివేతలను చూసి చలించిపోయి ఉద్యమాన్ని మొదలుపెట్టి గొల్కొండ కోటను జయించిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని ఆయన ఆశయ సాధనలో బహుజనులు ఐక్యతతో హక్కులు సాధించే వరకు పోరాడుతామని చెప్పారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన పేరుతో సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవస్థానపక అధ్యక్షులు అంబటి మహేష్‌గౌడ్, గిలకత్తుల రమేష్‌గౌడ్ ప్రకటించారు. రాష్ట్రమంతా విస్తృతం చేసి పాపన్న ఆశయ సాధనలో పనిచేస్తామని దీంతో పాటు పాపన్న విగ్రహాన్ని తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతి వీరమల్లు, గొడిశాల శ్రీనివాస్, శ్రీకాంత్, పుల్లయ్య, వెంకన్న, సురేష్, లింగయ్య, శ్రావణ్‌కుమార్, రాజు, గౌడ సంక్షేమ సంఘం బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొరల పెత్తనంపై తిరుగుబాటు చేసిన సర్వాయి పాపన్న

అడ్డగూడూరు 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ పాపన్న చిత్రపటానికి ఆ ంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ శతాబ్దంలోనే దొరల పెత్తనంపై తిరుగుబాటు చేసి బహుజన రాజ్యానికి పునాది వేసిన ఘనత సర్వాయి పాపన్నదని అన్నారు. ప్రతి ఒక్కరు వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు దేవాంజీ, బిసి సంఘం నాయకులు రమేష్‌లక్ష్మయ్య, సోమయ్య, యాదయ్య, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

జాజిరెడ్డిగూడెం 18 ప్రభాతవార్త



ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన రైతు మిడతపల్లి మల్లయ్య, డ్రైవర్ పసుల రామలింగయ్య కుటుంబాలకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం 50 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, మండల బిఆర్ఎస్ నాయకులు యుగంధర్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భరత్‌రెడ్డి, విజయ్, ఎంపిటిసి గీత సురేష్, గ్రామ సర్పంచ్‌లు శేఖర్, సుజాత యాదగిరి, మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు వెంకన్న, నర్సయ్య, ముత్తయ్య, లింగయ్య, లక్ష్మినర్సయ్య, రంగయ్య, చింతల లింగయ్య, సుధాకర్, కె.వెంకన్న, ఏ.లింగయ్య, వీరయ్య, ప్రభాకర్, లింగస్వామి, అరిగె వెంకన్న, ముత్తయ్య, నర్సయ్య, ముత్తిలింగం, బి.నర్సయ్య, ఎల్లయ్య, చిన్న మల్లయ్య, సందీప్, శ్రీశైలం, శివరాత్రి నర్సయ్య, బిక్కు, శ్రీను, రాజేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి 18 ప్రభాతవార్త



ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కిషోర్ నివాసంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సిఎం కెసిఆర్ ప్రారంభించి అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ప్రజలను తరలించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు యాకునాయక్, శారదా మాన్సింగ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు, వెంకటనారాయణగౌడ్, జలందర్, సంతోష్‌గౌడ్, రవికుమార్, సూరయ్య, రాములు, వీరయ్య, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామనర్సయ్య, గోపరాజు మృతి పార్టీకి తీరనిలోటు

నూతనకల్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల రామనర్సయ్య, పంతం గోపరాజుల మృతి పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య అన్నారు. శుక్రవారం వారి మృతదేహాలపై పూలమాల వేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, నూతనకల్ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకటలక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, గణేష్ యాదవ్, ఉపేందర్, నాగమల్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

*మఠంపల్లి ఆగస్ట్ 18 ప్రభాతవార్త*



బహుజన వీరుడు, చక్రవర్తి శివాజీ సమకాలీకుడు, బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండలవ్యాప్తంగా గౌడ సోదరులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురు మాట్లాడుతూసమ సమాజ స్థాపన సాధన కోసం ప్రాణాలు పణంగా పెట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అన్నారు. ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగుతేజం అని, గోల్కొండ కోటపై మొఘలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన దీశాలి అన్నారు. గోల్కొండ కోటపై విజయపతాకాన్ని ఎగరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్న వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. అనంతరం బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు వల్లపుదాసు మహేష్‌గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుండిగల ఎల్లయ్యగౌడ్, వల్లపుదాసు రవిగౌడ్, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు వల్లపుదాసు జోష్ గౌడ్, బుడిగె హుస్సేన్‌గౌడ్, కాసాని ఎల్లయ్య గౌడ్, అయితగాని శంభయ్య గౌడ్, వల్లపుదాసు వీరయ్యగౌడ్, కాందారిపల్లి నరస్నయ్యగౌడ్, వల్లపుదాసు శ్రీనివాస్‌గౌడ్, వల్లపుదాసు హనుమంతుగౌడ్, సతీష్‌గౌడ్, రంజిత్‌గౌడ్, వీరమల్లు గౌడ్, ప్రశాంత్‌గౌడ్, సైదులుగౌడ్, నాగరాజుగౌడ్, బాలయ్యగౌడ్, వీరస్వామిగౌడ్, సురేష్‌గౌడ్, అశోక్‌గౌడ్, వెంకన్నగౌడ్, బొర్రయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త*



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గౌడ్ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి మొఘల్ సైన్యాల వేధింపుల నుంచి గ్రామాలను, ప్రజలను రక్షించిన గొప్ప వీరుడని, నేటి యువత, ప్రజలు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో సమస్యలనుఎదుర్కొని జీవితంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ చేయూత

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ చేస్తున్నసేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని దిర్శించర్ల ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, వాలీబాల్స్‌ను అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కట్ట మాధవి, లయన్స్ క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, కోశాధికారి లింగనబోయిన రామకృష్ణ, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరామరెడ్డి, కె.శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ సభ్యులు వి. శ్రీనివాసరావు, గంట రంగారెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ కె.సైదులు, పాఠశాల ఉపాధ్యాయులు డి.వెంకటలక్ష్మి, బి.స్వాతి, అంగన్వాడి టీచర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వీరోచితం పోరాటం చేసిన యోధుడు సర్వాయి పాపన్న: ఎమ్మెల్యే

*ఆలేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:*



సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాటయోధుడని నిజాం పాలనపై తిరుగుబాటు చేసి బానిస పాలనపై యుద్ధం ప్రకటించారని, ఆయన పోరాం బావితరాలకు స్ఫూర్తి అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలో గౌడ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విగ్రహంకు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గానగని శంకర్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు, మోటకొండూర్ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగస్ట్ 18 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త*



బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం నేరేడుచర్ల మండలం జానల్‌దిన్నె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్, మండల బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు తక్కెళ్ల నాగార్జున, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ఇంఛార్జ్ కొండమీది నర్సింహారావు, ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, గరిడేపల్లి మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు,సోషల్ మీడియా గండమళ్ల వీరంజి, బొజ్జ పవన్‌కుమార్, ఆదూరి అజయ్ పాల్గొన్నారు.

## యాదాద్రి దేవస్థానంలో నిర్వహించే శ్రావణశుక్రవార కుంకుమార్చనలో పాల్గొనండి

### -దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీస్వామి వారి ఆలయం నందు ప్రతి శుక్రవారం అనగా మొదటి, రెండవ, మూడవ, నాల్గవ శుక్రవారాలలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కుంకుమార్చన భక్తులు పాల్గొనుటకు దంపతులకు రూ.2వేలు మాత్రమేనని, ఇట్టి అర్చనల పాల్గొని దంపతులకు శ్రీస్వామి వారి శేషవస్త్రంగా, శెల్లా, కనుము మరియు మహ ప్రసాదంగా అభిషేకం లడ్డూ ఇవ్వబడునని తెలియజేశారు. ఇట్టి అర్చన కైంకర్యంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## విజయదుర్గ ఆలయంలో శ్రావణ శోభ

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో పవిత్రమైన శ్రావణ మాసం సందర్భంగా శు క్రవారం శ్రావణశోభ సంతరించుకుంది. శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులతో ఆలయం కోలాహలంగా కనిపించింది. ఆలయ పూజారి మోలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వేకువజాముననే ప్రత్యేక అభిషేకం, ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఉదయంనుండే అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నూతనవస్త్రాలు, గాజులు, పసుపు కుంకుమ, పూలు సమర్పించుకొని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు కావలసిన సౌకర్యాలను ఆలయ కమిటి ఏర్పాటు చేశారు.



## వైభవంగా శ్రావణ శుక్ర అభిషేకములు

*మేళ్లచెరువు ఆగస్ట్ 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణ శుక్రవార అభిషేకములు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పంచామృతాభిషేకములు, పారాయణములు, సహస్రనామ కుంకుమార్చనలు,భజనలు, హారతులు, గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భాను కిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం) తహసిల్దార్‌గా అండాలు

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఆత్మకూరు(ఎం) మండల నూతన తహసిల్దార్‌గా అదేపు అండాలు శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజలు తమ సమస్యలను విన్నవించడానికి నేరుగా కలవచ్చునని తెలియజేశారు. ఈమె జనగాం జిల్లా నుండి బదిలీపై వచ్చారు.

# గొల్ల కురుమల భూమిని కాపాడాలని వినతి

### ...శ్రీకృష్ణ యాదవ సంఘం

*చండూరురూరల్,18ఆగష్టు,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణి చేస్తూ గొర్రెలను మేపుకోవడానికి ప్రభుత్వం భూమిని కేటాయిందని,అట్టి భూమి కబ్జాకు గురిఅవుతుందని ,వెంటనే భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరుతూ శ్రీకృష్ణ యాదవసంఘం పుల్లెంల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.గత 30సంవత్సరాలుగా సర్వే నెంబర్ 24పుల్లెంల గ్రామ శివారులో గల భూమిలో శ్రీకృష్ణ యాదవసంఘం ఆధ్వర్యంలో గొర్రెల కాపరులు గొర్రెలను మేపుకోవడానికి వినియోగిస్తున్నారని ఆ సంఘం సభ్యులు అన్నారు.ఆ భూమిలో ఉన్న తుమ్మ చెట్లను అమ్ముకోవాలని గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానం చేయడంతో ఆ భూమి ఇతురులు స్వాధీనం చేసుకుంటున్నారని అన్నారు.ఈ విషయంపై బాలరాజు యాదవ్ వెంటనే స్పందించారని, సంబందిత అధికారులతో మాట్లాడి



సమస్యను పరిష్కరిస్తామని హామిఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముక్కామల వెంకన్నయాదవ్,శివర్ల లింగస్వామి యాదవ్, మక్కంల సైదులు యాదవ్, గుండబోయిన దిలీప్‌యాదవ్, పాక నాగరాజు యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీరులేక విద్యార్థుల ఇక్కట్లు

### .. మంచినీటి ట్యాంకు చుట్టూ మురికి కుంట

### ...అధికారులు పట్టించుకోవాలని విద్యార్థుల వేడుక

*చండూరు,18ఆగష్టు,ప్రభాతవార్త:*

చండూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న టానయంకు చుట్టూ మురికినీరు చేసి దోమలు ,ఈగలకు ఆవాసంగా మారండంతోపాటు పందులకు నిలయంగా మారింది. దీనికి తోడు చెత్తా చెదారం చేరి దుర్వాసన వెదజల్లుతోంది. గత మూడు రోజులనుండి విద్యార్థులకు త్రాగు నీరు లేకపోవడంతో మద్యాహ్న భోజన సమయంలో వంటపాత్రలో పట్టిన నీటిని త్రాగుతున్నారు. తాము రోజు త్రాగే మంచినీటి ట్యాంకు చుట్టూనీరు నిలిచి దుర్వాస వెలువడుతున్నా పట్టించుకునే నాధుడులేడని విద్యార్థులు వాపోతున్నారు. వర్షాకాలం సీజన్‌లో క్రిమికీటకాలు చేరి వ్యాధుల వచ్చే అవకాశం ఉంది.సంబందిత అధికారులు పాఠశాలను సందర్శించి ట్యాంకు చుట్టూ నిల్వ ఉన్న మురికి కుంటను తొలగించాలని త్రాగునీటి వచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



# తొలి తెలుగు విప్లవ యోధుడు సర్దార్ పాపన్నగౌడ్

*మర్రిగూడ, ఆగస్టు 18 ప్రభాతవార్త*

క్షత్రియుడే కత్తి పట్టాలనే నినాదాన్ని మార్చిన తొలి తెలుగు విప్లవ యోధుడు, తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరోర్చాలని మర్రిగూడ మండల గౌడ సంఘం ఆధ్వర్య ంలో శుక్రవారం నిర్వహించిన పాపన్న గౌడ్ 373 జయంతి ఉత్సవాల్లో అన్నారు. మర్రిగూడ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ ్యక్షులు పందుల రాములుగౌడ్, జై గౌడ్ జిల్లా నాయకులు వల్లపు కేశవులు గౌడ్, జాతీయ కార్యవర్గ సభ్యులు కుక్కడపు ముత్యాలుగౌడ్, సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ మ ండల కమిటీ అధ్యక్షుడు జమ్ముల వెంకటేష్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెరుకు శ్రీరాములుగౌడ్, మాల మహానాడు అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య, గౌడ యువజన నాయకులు అంబళ్ల రవిగౌడ్, మర్రిగూడ మండల కేంద్రం గౌడ సంఘం చైర్మన్ గునగంటి శ్రీరాములుగౌడ్, మండల నాయకులు కొంపల్లి నాగరాజుగౌడ్, గునగంటి యాదయ్యగౌడ్, వెంకట్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

*పెద్దవూర, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

మండల ప్రింట్ మీడియాగా జర్నలిస్టులందరం బట్టుగూడెం శ్రీ ఇష్ట కామేశ్వర స్వామి సన్నిదిలో సమావేశం నిర్వహించారు. పెద్దవూర మండల ప్రింట్ మీడియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో 10 జర్నలిస్టులందరం కలిసి ఏకగ్రీవంగా పెద్దవూర మండల ప్రింట్ మీడియా అధ్యక్షులుగా గాలి లింగారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. మూల శేఖర్‌రెడ్డి గౌరవాధ్యక్షులుగా, కూన్‌రెడ్డి రాంరెడ్డి ప్రధానకార్యదర్శిగా, ఇరుమాది మోహన్ రెడ్డి ఉపాధ్యాక్షులుగా, సలికంటి వెంకటయ్య కోశాధికారిగా, పగిళ్ల విద్యాసాగర్, రమావత్ శోభన్‌బాబు, చిట్టిమళ్ల మురళీకృష్ణ, కర్ణ సైదిరెడ్డి కార్య వర్గ సభ్యులుగా, సోమ కృష్ణమూర్తి గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నారు.



## డ్రోన్ ఫర్టిలైజర్ ద్వారా ఉచితంగా మందు పిచికారి

*పెద్దవూర, ఆగస్టు 18 ప్రభాతవార్త:*

డ్రోన్ ఫర్టిలైజర్ ద్వారా ఉచితంగా మందు పిచికారి చేయబడుతుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర మ్‌న్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ ద్వారా అన్ని రకాల పంటలకు మందు పిచికారి చేయడం వల్ల చేను వేపుగా పెరగడంతో పాటు తక్కువ మందు పడుతుందన్నారు. ఈ పిచికారిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సేవల కొరకు పోన్‌నెంబర్ 9110362628, 9346534535లను సంప్రదించాలని కోరారు.




## మునుగోడు వార్త

## అంధుల వృద్ధాశ్రమ నిర్మాణంకోసం

### ...సన్‌షైన్ విద్యార్థుల విరాళం

*చండూరు,18ఆగష్టు,ప్రభాతవార్త:*



అంధుల,అనాథల వృద్ధాశ్రమ నిర్మాణానికి సంకల్పించిన సోచ్ మేనేజ్‌మెంట్ వారికి స్థానిక చండూరు మున్సిపాలిటీ సన్‌షైన్ పాఠశాల విద్యార్థులు యాజమన్యంతోడ్పాటుతో సేకరించిన విరాళం మొత్తం ఒక లక్ష,16వేల రూపాయల చెక్కును సోచ్ సంస్థకు కరస్పాండెంట్ కోడి వెంకన్న శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోచ్ సంస్థలో ఇప్పటివరకు 1037మంది అంధులు, అనాథలు వివిద వృత్తి విద్యా కోర్సులలో తర్ఫీదు పొంది,వివిద రంగాలలో స్థిరపడ్డారని అన్నారు. ఇప్పుడు దేశంలోనే మొదటిసారిగా అంధులకోసం వృద్ధాశ్రమాన్ని నిర్మించడానికి సంస్థవారు పూనుకున్నారని అన్నారు. యాజమాన్యానికి సహకరించిన ఉపాద్యాబృందానికి ,విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్ పాల్గొన్నారు.

## సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

*చండూరురూరల్,18ఆగష్టు,ప్రభాతవార్త:*



చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో బడుగు,బలహీన వర్గాల బహుజన నాయకుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గౌడ సంఘం నాయకులు పందుల సత్యం, మొగుదాల దశరథ,చిన్న దశరథ, మొగుదాల వెంకన్న, సరికొండ వెంకన్న, తాందా రవి, పాలకేరి శ్రీను, వెంకన్న, ప్రశాంత్, గణపతి, ప్రవీణ్, రాజు, శ్రీను,స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

*నిడమనూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త*

దక్షిణ భారతదేశంలో మొదటి బహుజన చక్రవర్తి సరా ్ధర్ సర్వాయి పాపన్నగౌడ్ జయ ంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రమోద్‌కుమార్, గౌడ సంఘం నాయకులు నర్సింగ్ విజయ కుమార్‌గౌడ్, నర్సింగ్ రవికుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంకతి సత్యం, సర్పంచ్‌లు కొండా శ్రీనివాస్‌రెడ్డి, ముంగి శివ మారయ్య, టిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అల్లంపెల్లి నరేష్, బొల్లేపల్లి కోటయ్యగౌడ్, నర్సింగ్ సైదులు, నర్సింగ్ రవి, భీమయ్యగౌడ్, ఐతగోని మధుగౌడ్, కొంపెల్లి చిరంజీవి, పండ్ల జానయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక తాను ముక్కలే

**ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం**

**బిజెపిని ఆశీర్వదించండి..**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక తాను ముక్కలేనని అర్ధమవుతుందని, జరగబోయే ఎన్నికలకు ముందు లేదా తరువాత అయినా ఒకటయ్యే అవకాశం ఉందని కేంద్ర సాంస్కృతిక పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. హైద్రాబాద్ నుండి ఖమ్మం వెళ్తూ మార్గమధ్యంలో సూర్యాపేట సమీపంలో ఐలాపురం వద్ద శుక్రవారం బిజెపి శ్రేణులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బ ంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార దుర్వినియోగం, అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రభుత్వం పాల్పడుతుందనడానికి ప్రస్తుతం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కార్యక్రమాలే అందుకు నిదర్శనమన్నారు. అప్పుల ఊబిలోకి నెట్టిన రాష్ట్రాన్ని ప్రభుత్వం తాకట్టు పెట్టేందుకు కూడా వెనుకాడదన్నారు. ప్రజల గొ ంతులను నొక్కే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. ప్రజలను మభ్య పెట్టడంలో, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంలో ప్రభుత ్వం ముందు వరుసలో ఉందన్నారు. మూడు, నాలుగు నెలల ముందుగానే లిక్కర్ షాప్‌ల ఏర్పాటుకు టెండర్లను పిలిచి సొమ్ము చేసుకు ంటుందన్నారు. భూములు వేలం వేయడం, ధాన్యాన్ని అమ్ముకోవడం తదితర చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలు నెరవేరాలంటే ప్రజాస్వామిక ప్రభుత్వం అవసరమని, రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించి అధికారం కట్టబెట్టాలన్నారు. లేని పక్షంలో రాష్ట్రం మరింత అప్పుల ఊబిలోకి నెట్టివేయబడడం ఖాయమన్నారు. ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని అభివృది ్ధపథంలో నడిపించాలంటే బిజెపికి అధికారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయుకలు కడియం రామచంద్రయ్య, బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐ ఓట్ ఫర్ ష్యూర్ అంశంపై 5కె రన్ : జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ఓటు హక్కు ప్రాధాన్యత 18 సంవత్సరాలు నిండిన ఓటరుగా నమోదు కావడం ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేడు (ఆగస్టు19)న నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నకిరేకల్, నాగార్జునసాగర్, మునుగోడు 6 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే అంశంపై 5కె రన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నల్లగొండ పట్టణంలో ఉదయం 6 గంటలకు ఎన్‌జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు 5కె రన్ నల్లగొండ నియోజకవర్గంలో నల్లగొండ పట్టణంలో ఉదయం 6గంటలకు ఎన్‌జి కళాశాల నుండి ప్రారంభమై పట్టణం గుండా క్లాక్ టవర్ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ 5కె రన్‌లో ఎన్‌జివోలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, యువత, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

**ఇతర నియోజకవర్గాలలో...**

నకిరేకల్ నియోజకవర్గం నకిరేకల్‌లో ఇందిరాగాంధీ విగ్రహం నుండి బైపాస్ వరకు , మునుగోడు నియోజకవర్గంలో చండూర్ ఎంఆర్ఓ కార్యాలయం నుండి గుండ్లపల్లి రోడ్ వరకు, దేవరకొండ నియోజకవర్గంలో దేవరకొండ



పట్టణం డిండి ఎక్స్ రోడ్ నుండి డిఎస్‌పి కార్యాలయం వరకు, మిర్యాలగూడ నియోజకవర్గంలో మిర్యాలగూడ ఎన్ఎస్‌పి క్యాంప్ గ్రౌండ్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిడమనూరు మండలం జూనియర్ సివిల్ కోర్టు నుండి హాలియా సెంటర్ వరకు 5కె రన్ నిర్వహింస్తున్నట్లు తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు రివార్డులు





**-రివార్డులు అందజేసిన రాచకొండ కమిషనర్ చౌహాన్**

**భువనగిరి ప్రభాతవార్త :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తమ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అన్ని స్థాయిల 105 మంది అధికారులకు శుక్రవారం రాచకొండ సిసి డిఎస్ చౌహాన్ ఐపీఎస్ క్యాష్ రివార్డులతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ.. ప్రజలకి సేవలు అందించే విషయంలో రాజీ పడకూడదని, విధుల నిర్వహనలో సాంకేతికతను ఉపయోగించాలని, సామాజిక భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం కావాలని సూచించారు. ప్రజా సహకారం, సమర్ధవంతమైన పని తీరు ద్వారా మాత్రమే శాంతి భద్రతలను అదుపులో ఉంచడం సాధ్యం అవుతుందని కమిషనర్ తెలిపారు. మే 2023 నుండి జూలై 2023 వరకు రాచకొండ కమీషనరేట్ పరిధిలో పేరు మోసిన నేరస్థులు, అంతరాష్ట్ర నేరస్థులను, చైన్ స్నాచర్లు, ప్రాపర్టీ నేరస్తులు, డ్రగ్స్ సరఫరా చేసే నేరస్థులు, సైబర్ నేరస్తులు, వైట్ కాలర్ నేరస్తులను అరెస్టు చేసి, వారికి జ్యూడీషియల్ కస్టడీ విధించి, పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసీపీ ధరావత్ జానకి ఐపీఎస్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, ఎస్ఓటి డిసిపి గిరిధర్ ఐపీఎస్, డిసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషరాణి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఏసీపీ సిసి ఆర్బ సుమన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట తహసిల్దార్‌గా దామోదర్

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల తహసిల్దారుగా దామోదర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు తహసిల్దార్‌గా కొనసాగిన పొదిల రవికుమార్ సూర్యాపేట జిల్లాకు బదిలీ కాగా నాగర్ కర్నూల్ నుండి దామోదర్ రాజాపేటకు బదిలీపై వచ్చారు.



## సర్దార్ పాపన్న సేవలు చిరస్మరణీయం.

**బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానీయుడు.**

**తెలంగాణ వీరత్వానికి ప్రతీక సార్వాయి పాపన్న గౌడ్**



**సూర్యాపేట,ఆగస్టు 18,ప్రభాతవార్త :**సూర్యాపేట బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానీయుడు సర్వాయి పాపన్న అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొనియాడారు.శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం లో సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి జగదీష్ రెడ్డి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బహుజన బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ బడుగు, బలహీన వర్గాల నాయకత్వాన్ని సముచితంగా గౌరవించుకుంటున్నదని మంత్రి అన్నారు.అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతృత్వ, నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పాపన్న పోరాడారని మంత్రి అన్నారు. పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని, తెలంగాణ ప్రభుత్వం పాపన్న జయంతి నిర్వహించడం , వెనుకబడిన వర్గాలను ఆర్ధికంగా అందుకుంటూ సిఎం కేసీఆర్ సముచిత గౌరవం కల్పిస్తున్నారని తెలిపారు.ఆత్మగౌరవం కోసం వివక్ష, దురభిమానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సర్వాయి పాపన్న స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆయన బాటలో బహుజనులు, గౌడ సోదరులు నడువాలని పిలుపునిచ్చారు.బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు,జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పెనుమాల అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి,వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పోలీస్ అధికారుల సంఘం నేత రామచంద్ర గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, అనంత యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బైరు వెంకన్న గౌడ్, ఇతర కౌన్సిలర్లు, బీసీ నేతలు హాజరయ్యారు.

## సర్వాయి పాపన్న జీవిత చిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**చౌటుప్పల్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చిత్రను పాఠ్య పుస్తకాల్లో చేరా ్చలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. హైద్రాబాద్ నుంచి ఖమ్మం జిల్లాకు వెళ్తున్న సమయంలో చౌటుప్పల్‌లో బిజెపి శ్రేణులు శుక్రవారం ఘన స్వగతం పలికారు. ఈ సందర్భంగా తంగడపల్లి చౌరస్తాలోని పాపన్న జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆజాద్ కా అమృత్ ఉత్సవాల్లో పోస్టల్ స్టాంఫ్‌పై సర్వాయి పాపన్న చిత్రాన్ని ముద్రించారన్నారు. గొప్ప చరిత్ర కలిగిన సర్వాయి పాపన్న చిత్రను ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ సభ్యులు ఆచారి, బిజెపి జిల్లా అధ్య క్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు, గూడూరు నారాయణరెడ్డి, దోనూరి వీరారెడ్డి, భిక్షం, సత్యం, శంకరయ్య, వెంకటేశం, కుక్కల నర్సింహా తదితరులున్నారు.